RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:114 SUNDAY ,OCTOBER 4,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :114 ఆదివారం, అక్టోబర్ 4, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మమతా బెనర్జీకి మరో షాక్ రెండు పార్లమెంటరీ కమిటీల
# చైర్మన్ పదవులను కోల్పోయిన టీఎంసీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి :మమత నేతృత్వంలోని టీఎంసీకి వరుస ఎదురుదెబ్బలు– రెండు కీలక పార్లమెంటరీ కమిటీల చైర్మన్ పదవులకు దూరమైన తృణమూల్– వారి స్థానంలో బీజేపీ, తృణమూల్ తిరుగుబాటు ఎంపీకి బాధ్యతలుబంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. పార్టీలో చీలిక, అగ్రనేతలపై దాడులు, మిగతా12లో

## బిహార్‌లో పూర్వీకులకు పిండ ప్రదానాలు చేస్తున్న
## విదేశీయులు జర్మనీ, రష్యా సహా పలు దేశాలకు చెందిన విదేశీయులు
### ఆకర్షిస్తున్న భారతీయ సంప్రదాయాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి :పితృపక్షాల వేళ బిహార్‌లో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఈ సారి గయలో జరుగుతున్న 'పితృపక్ష మేళ 2026' కార్యక్రమంలో చాలా మంది క్రైస్తవులు, ముస్లింలు పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయాలను అనుసరించి తమ పూర్వీకులకు పిండ ప్రధానం చేసి, పితృకార్యాలు నిర్వహించారు. భారతీయులతోపాటు పెద్ద మిగతా2లో

## ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి విద్య, వైద్య శాఖలపై
# సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి




**ఆన్‌లైన్‌లో పిల్లల సేఫ్టీ.. అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

**మహిళలు, పిల్లల రక్షణే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని వెల్లడి**

**సైబర్ క్రైమ్‌కు 1930, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు 1098 నంబర్లు గుర్తుంచుకోవాలని సూచన**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సీఎం రేవంత్?రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో సౌకర్యల కల్పనపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర సిబ్బంది మిగతా2లో





## ప్రభుత్వంపై వ్యతిరేకతే మన బలం రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయంపై బీఆర్ఎస్ వ్యూహరచన

**కీలకంగా భావిస్తున్న బీఆర్ఎస్ అగ్రనేతలు**

**మళ్లీ రాకేష్ రెడ్డికే ఛాన్స్**

**బీసీలకు ఇవ్వాలని ప్రతిపాదన**

**ఓటర్ నమోదుపై ప్రధానంగా దృష్టి**

**రంగంలోకి దిగనున్న గులాబీ బాస్**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ రాజకీయ బలాన్ని పరీక్షించుకునే అవకాశంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, అది తమకు కలిసి వస్తుందన్న ఆశాభావంతో గులాబీ పార్టీ కనిపిస్తోంది. పట్టభద్రుల 2లో



## కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్ -నిరంతర విద్యుత్‌కు అనూహ్య
### డిమాండ్ కొందామన్నా దొరకట్లేదు!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో విపరీతంగా విద్యుత్ వినియోగిస్తుండటంతో డిమాండ్ 19,892 మెగావాట్లకు పెరిగింది. బొగ్గు కొరతతో థర్మల్, రిజర్వాయర్లలో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడంతో కష్టాలు తీవ్రమవుతున్నాయి. యూనిట్‌కు రూ.10 చెల్లిస్తామన్నా దొరకని దుస్థితి నెలకొంది.ఎల్?నినో రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీవ్రమైన వేడి, ఉక్కపోత కారణంగా వివిధ రాష్ట్రాల్లో 2లో

## బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి
### మరో ఏడుగురు నిందితుల అరెస్ట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి:బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఈ కేసులోని ఏడుగురు నిందితులను 2లో




## వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు..
### బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు

- ప్రహరీ నిర్మాణానికి టెండర్ ఖరారు చేసిన ఏఏఐ
- రూ.13.28 కోట్లకే పనులు దక్కించుకున్న సైదాక్స్ ఇన్ఫ్రా
- అంచనా కన్నా తక్కువకు బిడ్.. ప్రభుత్వానికి రూ.8 కోట్లు ఆదా
- 15 నెలల్లో పనులు పూర్తి చేయాలని లక్ష్యం

12



## నా పోటీ హుజూర్‌నగర్ నుంచే..
# వదంతులు నమ్మొద్దు

**వచ్చే ఎన్నికల్లో హుజూర్‌నగర్ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేసిన ఉత్తమ్**

**తుంగతుర్తి నియోజకవర్గానికి మారుతున్నాననే వదంతులు నమ్మవద్దని విజ్ఞప్తి**

తెలంగాణ పత్రిక :తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ మిగతా12లో

# మందులు కొంటున్నారా?
## ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదమట

తెలంగాణ పత్రిక ప్రతినిధి :ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలా పడితే అలా మందులు కొని వేసుకోవడం మంచిది కాదంటున్న నిపుణులు పలు విషయాలు తెలుసుకోవా లని సూచన.! దగ్గు, జలుబు, జ్వరం సహా ఆరోగ్యం కొంచెం క్షీణించినా దగ్గరలోని మెడికల్? షాపుకు వెళ్లి మందులు కొని వేసుకుంటారు. అయితే మందులు కొనేటప్పుడు చేసే నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలకే ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ప్రస్తుతం మార్కెట్లో విచ్చలవిడిగా నకిలీ, నాసిరకం మందులు లభిస్తున్నాయి.. ఎటువంటి జాగ్రత్తలు 2లో



## డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

**బస్సులో బేగంపేట మెట్రోకు చేరుకున్న మంత్రులు**

**జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణం**

తెలంగాణ పత్రిక : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిం చారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# ఆస్పత్రుల నిర్మాణాల్లో వేగం పెంచండి విద్య, వైద్య శాఖలపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రు ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సీఎం రేవం త్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆస్పత్రుల్లో వైద్యు లు, ఇతర సిబ్బంది అవసరాలను గుర్తించి నియామక ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది కొరత లేకుండా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజ య్ జాజును ఆదేశించారు.

**అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండాలి**

విద్య, వైద్య శాఖలపై సీఎంవో అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి, అధికారులకు కీలక ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యేనాటికి అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రతివారం సమీక్ష నిర్వహించాలి**

కలెక్టర్లతో పాటు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిం చాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, ఆస్పత్రులను సందర్శించాల్సి ఒదేనని స్పష్టం చేశారు. జిల్లాస్థాయిలో ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలని నిర్దేశించారు. సీజనల్ వ్యాధు లపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మర మ్మతు పనులను చేయాలన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడుల విషయంలో పకడ్బ ందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచిం చారు. త్వరలోనే ఏర్పాట్లను పరిశీలిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో ఎంపీ వేంనరేందర్ రెడ్డి, సల హాదారు రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకతే మన బలం రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయంపై బీఆర్ఎస్ వ్యూహరచన

అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ రాజకీయ బలాన్ని పరీక్షించుకునే అవకాశంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని, అది తమకు కలిసి వస్తుందన్న ఆశాభావంతో గులాబీ పార్టీ కనిపిస్తోంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. రాజధాని హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎన్నికలు జరగనున్నాయి. ఆరేళ్ల క్రితం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. అయితే రెండున్నరేళ్ల క్రితం జరిగిన ఉపఎన్నికలో ఒక స్థానాన్ని ఆ పార్టీ కోల్పోయింది. దీంతో రానున్న రెండు పట్టభద్రుల స్థానాల ఎన్నికలు ప్రధాన ప్రతిపక్షానికి కీలకంగా మారాయి.

**కీలకంగా భావిస్తున్న బీఆర్?ఎస్ అగ్రనేతలు**

ఏడాదిన్నర క్రితం జరిగిన ఉత్తర తెలంగాణ పట్టభద్రుల ఎన్నికలో బీఆర్ఎస్ తమ అభ్యర్థిని బరిలో దింపలేదు. సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం ఉన్న నేపథ్యంలో... ఫిబ్రవరిలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ కీలకంగా భావిస్తోంది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వస్తామని అంచనాతో ఉన్న బీఆర్ఎస్.. పట్టభద్రుల ఎన్నికల ఫలితాలను భవిష్యత్ రాజకీయాలకు అనుకూల సంకేతంగా మలుచుకోవాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది.

ఎమ్మెల్సీ ఎన్నికలపై ఇప్పటికే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఓటర్ల నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒకరు చొప్పున బాధ్యులను నియమించి వారి నమోదు, పోలింగ్ వరకు పర్యవేక్షించాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు ప్రారంభమయ్యాయి.

**మళ్లీ రాకేష్ రెడ్డికే ఛాన్స్**

వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్‌లో దాదాపు స్పష్టత వచ్చినట్లు సమాచారం. గత ఉపఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలైన రాకేష్ రెడ్డికే మరోసారి అవకాశం కల్పించే అంశాన్ని పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇదే స్థానం నుంచి వాసుదేవరెడ్డి కూడా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.

మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మాత్రం అభ్యర్థి ఎంపికపై బీఆర్ఎస్‌లో విస్తృత చర్చ జరుగుతోంది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల పేర్లు కొన్ని తెరపైకి వచ్చినప్పటికీ వారు పోటీకి అంతగా ఆసక్తి చూపడం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, నాగేందర్ గౌడ్, కాసాని వీరేశం తదితరులు అవకాశం కోసం ప్రయత్నిస్తున్నారు.

**బీసీలకు ఇవ్వాలని ప్రతిపాదన**

మరోవైపు పార్టీకి చెందిన నేతలతో పాటు తటస్థుల వైపు కూడా బీఆర్ఎస్ నాయకత్వం దృష్టి సారించింది. రెండు స్థానాల్లో ఒక స్థానాన్ని బీసీ సామాజికవర్గానికి కేటాయించాలన్న చర్చ కూడా పార్టీలో జరుగుతోంది. కాంగ్రెస్ రెండు స్థానాల్లోనూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులను బరిలోకి దింపిన నేపథ్యంలో.. బీఆర్ఎస్ తరపున ఒక బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వడం ద్వారా సామాజిక సమీకరణాలను బలోపేతం చేయవచ్చని కొందరు నేతలు అభిప్రాయపడుతున్నారు.

**ఓటర్? నమోదుపై ప్రధానంగా దృష్టి**

ఫిబ్రవరిలో ఎన్నిక జరగనున్నందున ఇపుడే అభ్యర్థి ఖరారు అవసరం లేదన్న భావనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. అభ్యర్థుల ఎంపిక కంటే ముందు ఓటర్ల నమోదు ప్రక్రియను కీలకంగా భావిస్తున్న బీఆర్ఎస్.. ప్రస్తుతం పార్టీ పరంగా పూర్తి స్థాయిలో దానిపైనే దృష్టి సారిస్తోంది. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, నిరుద్యోగులు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఈ వర్గాల ఓట్లు తమకు అనుకూలంగా మారతాయని పార్టీ ఆశాభావంతో ఉంది.

**రంగంలోకి దిగనున్న గులాబీ బాస్**

మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ అధినేత కేసీఆర్ కూడా త్వరలో ఆరు ఉమ్మడి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల వ్యూహం, ఓటర్ల నమోదు, అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయి ప్రచారంపై గులాబీ బాస్ దిశానిర్దేశం చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

# బిహార్‌లో పూర్వీకులకు పిండ ప్రదానాలు చేస్తున్న విదేశీయులు

పితృపక్షాల వేళ బిహార్?లో ఒక అద్భుత దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఈ సారి గయలో జరుగుతున్న 'పితృపక్ష మేళ 2026' కార్యక్రమంలో చాలా మంది క్రైస్తవులు, ముస్లింలు పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయా లను అనుసరించి తమ పూర్వీకులకు పిండ ప్రధానం చేసి, పితృకార్యాలు నిర్వహించారు. భారతీయులతోపాటు పెద్ద సంఖ్యలో విదేశీయులు కూడా ఇక్కడకు వచ్చి తమ పూర్వీకులకు పిండ ప్రధానం చేస్తుండడం గమనార్హం. విదేశీయులను ఆకర్షిస్తున్న భారతీయ సంప్రదాయాలు భారతీయ సంప్రదాయాలెన్నో విదేశీయులను ఆకర్షిస్తున్నా యి. పితృపక్షాల వేళ వారు కూడా తమ పూర్వీకులకు పిండ ప్రదానాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గయలోని దేవ్‌ఘాట్ పితృకార్యాలతో రద్దీగా మారింది. ఇప్పటికే రష్యా, నెదర్లాండ్స్, ఇటలీ తదితర దేశాలకు చెందిన 50మ ందితో కూడిన బృందం శుక్రవారం గయకు చేరుకుంది. భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి వారు తమ పూర్వీ కులకు పిండ ప్రదానాలు చేశారు. కొన్ని దశాబ్దాల నుంచి శ్రాద్ధఖర్మలకు ముఖ్యంగా పితృపక్షాల వేళ గయ ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. దేశంలో సెప్టెంబర్ 27న మొదలైన పితృపక్షాలు ఈనెల 10వ తేదీతో ముగియను న్నాయి.ఈ విదేశీ బృందానికి ఆచార వ్యవహారాలను వివరించటానికి వారితోపాటు ఓ అనువాదకురాలు కూడా గయకు వచ్చారు. ఆమె మూడేళ్లక్రితం పితృపక్షంలో తన తండ్రికి గయలోనే శ్రాద్ధఖర్మలు నిర్వహించారు. అప్పట్లో తను పొందిన అనుభవంతో ఈ ఏడాది విదేశీయులకు పిండ ప్రదానం ఆచారాలు, వాటి విశిష్టతను సులభంగా అర్థమయ్యేలా ఆమె సహాయపడుతున్నారు

**సంప్రదాయ దుస్తులు ధరించి**

గయాలోని ఫల్గు నది ఒడ్డున, పిండ ప్రధాన క్షేత్రాల వద్ద విదేశీ భక్తులు సంప్రదాయ భారతీయ దుస్తులు ధరించి కనిపించారు. మహిళలు చీరలు, పురుషులు ధోవతులు ధరించారు. గయాపాల్ పాండా పూజారుల మార్గదర్శ కత్వంలో, వారు తమ పూర్వీకుల ఆత్మలకు శాంతికలగాలని కోరుకుంటూ కర్మకాండలను నిర్వహించారు. సంస్కృత మంత్రాలతో పాటు, చాలా మంది భక్తులు 'హరే రామ్, హరే కృష్ణ' అని జపించారు.

**మూడు సంవత్సరాలుగా సంప్రదాయాలను పాటిస్తూ**

మరోవైపు, విదేశాల్లో సనాతన సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్న ఇస్కాన్?లోని ఓ ఆలయ పూజారి లోక్‌నాథ్ గౌడ్ మాట్లాడారు. "రష్యా, ఉక్రెయిన్‌తో సహా వివిధ దేశాలకు చెందిన చాలామంది విదేశీయులు పిండ ప్రధానం చేయడానికి గయకు వచ్చారు. అంతేకాదు, వారు తమ తమ దేశాల్లో రెండున్నర సంవత్సరాలుగా సనాతన సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. వారిలో చాలామంది క్రైస్తవులు కాగా, మరికొందరు ముస్లింలు ఉన్నారు. వీరిలో కొంతమంది గతంలో క్రైస్తవ, ఇతర మతాలను అనుసరించేవారు. కానీ, భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలచే ప్రభావితమైన తర్వాత, వారు సనాతన ధర్మాన్ని స్వీకరించారు. అప్పటి నుంచి అంటే, సుమారు మూడు సంవత్సరాలుగా ఈ సంప్రదాయాలను పాటిస్తున్నారు" అని లోక్‌నాథ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ పిండ ప్రధాన కార్యక్రమంలో కొందరు తమ తల్లిదండ్రుల ఆత్మశాంతి కోసం ఈ కర్మకాండను నిర్వహించగా, మరికొందరు తమ భార్య, స్నేహితుడు మరణాలకు మోక్షం కలగాలని ఆకాంక్షించారు. పిండ ప్రధానం ఆచారాన్ని పూర్తి చేసిన తర్వాత, విదేశీ యాత్రికులు దీన్ని ఒక భావోద్వేగభరితమైన, ఆధ్యాత్మిక అనుభవంగా అభివర్ణించారు. స్పెయిన్‌కు చెందిన మరీనా అనే మహిళ తన కుమారుడు అకాల మరణం చెందడంతో అతడి ఆత్మకు శాంతి కలగాలని గయకు వచ్చానని చెప్పారు. కొంత కాలం క్రితం పిండ దానం చేసే సంప్రదాయం గురించి తెలుసుకున్న ఆమె, సనాతన సంప్రదాయాన్ని అనుసరించి తన కుమారుడి కోసం పిండ దానం చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. పిండ దాన కార్యక్రమాన్ని పూర్తయిన తర్వాత తమకు ఎంతో మనశ్శాంతి లభించినట్లు చెప్పారు.

# కరెంటుపై ఎల్‌నినో ఎఫెక్ట్ - నిరంతర విద్యుత్‌కు అనూహ్య

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో విపరీతంగా విద్యుత్‌వినియోగిస్తుండటంతో డిమాండ్ 19,892 మెగావాట్లకు పెరిగింది. బొగ్గు కొరతతో థర్మల్, రిజర్వాయర్లలో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడంతో కష్టాలు తీవ్రమవుతున్నాయి. యూనిట్‌కు రూ.10 చెల్లిస్తామన్నా దొరకని దుస్థితి నెలకొంది.ఎల్?నినో రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. తీవ్రమైన వేడి, ఉక్కపోత కారణంగా వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయికి చేరడంతో విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) విద్యుత్‌ను కొనుగోలు చేద్దామన్నా దొరక్కపోవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వర్షాకాలం లో కూడా వానలు లేకపోవడం, జలాశయాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడం వల్ల కరెంట్?కు అనూహ్యంగా డిమా ండ్ పెరిగింది. సాధారణంగా ఏటా 6 నుంచి 7 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకొని నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు చేస్తారు. అయితే ఈ ఏడాది డిమాండ్ ఒక్కసారిగా 23 శాతం నుంచి 88 శాతం వరకు పెరగడంతో డిస్కంలు అల్లాడుతున్నాయి.

**88.9 శాతం అధిక డిమాండ్**

తెలంగాణలో వర్షాకాలంలో మునుపెన్నడూ లేని విధంగా సెప్టెంబర్ 9, 2026న 19,543 మెగావాట్ల గరిష్ఠ విద్యుత్ డిమాండ్ నమోదైంది. కిందటి ఏడాది ఇదే రోజున 15,906 మెగావాట్లు మాత్రమే ఉంది. ఇదే రికార్డు స్థాయి గా భావిస్తున్న తరుణంలోనే సెప్టెంబర్ 30న ఏకంగా 19,892 మెగావాట్ల డిమాండ్‌తో మరో కొత్త రికార్డు నమో దైంది. సెప్టెంబర్ 30, 2025న నమోదైన 10,529 మెగా వాట్ల డిమాండ్‌తో పోలిస్తే ఈసారి ఏకంగా 88.9 శాతం డిమాండ్ అధికం కావడం గమనార్హం.

**ఐఈఎక్స్‌లోనూ కరెంట్ దొరకడం లేదు**

నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అన్ని రాష్ట్రాల డిస్కంలు ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఈఎక్స్)లో యూనిట్‌కు రూ.10 చొప్పున చెల్లించి విద్యుత్‌ను కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే ప్రస్తుతం అక్కడ కూడా కరెంట్ లభ్యం కావడం లేదు. ఈ నెల 1న సాయంత్రం 4 గంటల వేళలో తెలంగాణ డిస్కంలు యూనిట్‌కు రూ. 10 చొప్పున 9,636 మెగావాట్ల విద్యుత్‌ను కొనుగోలు చేస్తామని ఐఈఎక్స్?ను కోరగా, కేవలం 428 మెగావాట్లు మాత్రమే దొరికింది.

**కొన్న కెరెంటుపైనే ఆధారం**

పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో రాష్ట్రంలో చేస్తున్న విద్యుత్ ఉత్పత్తి కీలక పాత్ర పోషిస్తుంది. కానీ అది ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ఉదాహరణకు సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 33 కోట్ల యూనిట్ల విద్యుత్?ను వినియోగించాం. ఇందులో జెన్‌కో సొంత ప్లాంట్ల నుంచి కేవలం 8.5 కోట్ల యూనిట్లు మాత్రమే వచ్చింది. మిగిలిన విద్యుత్ మొత్తం బయటి నుంచి సేకరించిందే. పగటిపూట సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్రానికి 6 కోట్ల యూనిట్ల విద్యుత్ లభిస్తుంది. అయితే సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు సౌర విద్యుత్ అందుబాటులో ఉండదు. దీంతో ఈ సమయంలో కరెంట్ సరఫరా చేయడానికి ఎక్స్ఛేంజ్ నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది.

**ఆరు నెలల కిందటే చర్యలు తీసుకోవాల్సింది**

మన రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 20.63 లక్షల టన్నుల బొగ్గు కనీస నిల్వ ఉండాలి. కానీ కేవలం 5.57 లక్షల టన్నులు అంటే అందులో 27 శాతం మాత్రమే నిల్వ మాత్రమే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సింగరేణి గనుల నుంచి జీ8, జీ9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి లేకపోవడంతో కొత్తగూడెం థర్మల్? ప్లాంట్?లో 800, భద్రాద్రిలో 1,080, యాదాద్రి 3,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పూర్తి సామర్థ్యంతో జరగడం లేదు. కోల్ ఇండియా గనుల నుంచి నాణ్యమైన బొగ్గు సరఫరాకు విద్యుత్ శాఖ ఆరు నెలల కిందటే ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే ప్రస్తుత కొరత చాలా వరకు తీరేదని విద్యుత్ ఇంజినీర్లు చెబుతున్నారు.వచ్చే రబీలో మరింత గడ్డు పరిస్థితి రికార్డు స్థాయిలో డిమాండ్ నెలకొంటున్నా మన డిస్కంలు ప్రస్తుతం సాధ్యమైనంత వరకు కరెంటును సరఫరా చేస్తున్నాయి. వచ్చే నెల నుంచి చలికాలం ప్రారంభమైతే ఏసీలతో పాటు పంటల సాగుకు కూడా విద్యుత్ వినియోగం తగ్గుతుందని అంచనా. అయితే రబీ పంటల సాగు కాలం ప్రారంభమయ్యే జనవరి నుంచి వ్యవసాయ బోర్లకు కరెంటు అవసరం కానుండటంతో మళ్లీ రికార్డు స్థాయిలో వినియోగం పెరుగుతుంది. దీన్ని పరిష్కరించాలంటే ఆరు తడి పంటలను పండించేలా రైతులను చైతన్యపరచాలి. అదే సమయంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని మెరుగుపరచ ేందుకు యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు సరఫరాను పెంచాలి. లేదంటే విద్యుత్ కొరత ఏర్పడి ఫిబ్రవరి, మార్చి నెలల్లో నిరంతర సరఫరాపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే! ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని ఆరు నెలల నుంచే వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. వర్షాలు లేక...

# బొల్లారం ఆయుధాల చోరీ కేసులో కీలక పురోగతి

బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్? ఇచ్చిన వివరాలతో ఈ కేసులోని ఏడుగురు నిందితులను కటకటాల్లోకి నెట్టారు.సంచలనంగా మారిన బొల్లారం ఆయుధాల చోరీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆయుధాల చోరీ కేసులో మరో ఏడుగురు నిందితులను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మల్లేశ్? ఇచ్చిన వివరాలతో వీరిని అదుపులోకి తీసుకున్నారు. కేసుకు సంబంధించిన పలు విషయాలను మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు.

**మల్లేశ్ ఇచ్చిన వివరాలతో**

ఈ కేసులో ప్రధాన నిందితుడు మల్లేశ్? ఇచ్చిన వివరాలతో నిందితులు శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికార్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేసినట్లు సీపీ సుమతి వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మల్లేశ్? ఒకేసారి ధనవంతుడు కావాలని దురుద్దేశంతో ఈ నేరానికి పాల్పడ్డాడని సీపీ సుమతి చెప్పారు. నిందితుడు గతంలోనూ అనేక దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. స్నేహితులతో కలిసి మల్లేశ్ ఆయుధాల చోరీకి పాల్పడ్డాడని సీపీ వివరించారు. 'ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో ప్రధాన నిందితుడు మల్లేశ్?, 2010 సంవత్సరంలో ఆర్మీలో జాయిన్ అయ్యాడు. ఆర్మీలో ఉన్న సమయంలోనూ అతని ఆలోచన మారలేదు. ఏదో రకంగా సడెన్?గా ధనవంతుడిగా మారిపోవాలనే ఆలోచించాడు. మల్లేశ్ తొలిసారి రూ.2 లక్షలు చోరీ చేశాడు. ముందస్తు ప్లాన్ ప్రకారమే మద్రాస్ రెజిమెంట్?లో ఆయుధాలను ఎత్తుకెళ్లారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎటువంటి ఉగ్రకోణం బయటపడలేదు" - సుమతి, మల్కాజిగిరి సీపీ

**దోపిడీలకు వాడాలని కుట్ర**

ఆయుధాల చోరీ కేసులో ఏ2 శేషు, ఏ3 వినోద్, ఏ4 ప్రవీణ్? ఆర్మీలో పనిచేస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించినట్లు సీపీ సుమతి పేర్కొన్నారు. ఆయుధాలను బ్యాంకులు, జ్యువెల్లరీ షాపుల్లో చోరీలకు వాడాలనుకున్నారని గుర్తించినట్లు వెల్లడించారు. ధనవంతుల బెదిరింపులు, దోపిడీలకు వాడాలని కుట్ర చేసినట్లు తమ దర్యాప్తులో తేలిందని సీపీ సుమతి తెలిపారు.

**ఉగ్రవాద లింకులు లేవని స్పష్టం**

ఆయుధాలు కావాలని ఇద్దరు పశ్చిమ్ బెంగాల్ వాసులు సంప్రదించారని గుర్తించామన్నారు. పిస్టల్‌కు రూ.3 లక్షలు, లాంగ్ వెపన్‌కు రూ.5 లక్షలకు ఒప్పందం జరిగిందని వెల్లడించారు. మల్లేశ్‌పై గతంలో అచ్చంపేట, అబ్రాబాద్ పీఎస్‌లలో చోరీ కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయుధాల కేసులో ఉగ్రవాద లింకులు లేవని స్పష్టం చేశారు. ఆయుధాలతో చోరీలకు పాల్పడే ఉద్దేశంతోనే కుట్ర జరిగిందని వివరించారు.

# మందులు కొంటున్నారా

ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలా పడితే అలా మందులు కొని వేసుకోవడం మంచిదికాదంటున్న నిపుణులు పలు విషయాలు తెలుసుకోవాలని సూచన.! దగ్గు, జలుబు, జ్వరం సహా ఆరోగ్యం కొంచెం క్షీణించినా దగ్గరలోని మెడికల్? షాపుకు వెళ్లి మందులు కొని వేసుకుంటారు. అయితే మందులు కొనేటప్పుడు చేసే నిర్లక్ష్యం కారణంగా ప్రాణాలకే ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే ప్రస్తుతం మార్కెట్లో విచ్చలవిడిగా నకిలీ, నాసిరకం మందులు లభిస్తున్నాయి.. ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలా పడితే అలా మందులు కొని వేసుకోవడం మంచిది కాదంటున్నారు. ఈ క్రమంలోనే మెడిసిన్? తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వివరిస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం. వైద్యుల్ని సంప్రదించకపోవడం సరికాదు: ఆసుపత్రికి వెళితే వైద్యుడికి కన్సల్టెన్సీ ఫీజు చెల్లించాలి. అయితే హాస్పిటల్?కు వెళ్లకుండా ఆ ఫీజుతో మెడికల్ షాపుకు వెళ్లి మందులు తీసుకుని వాడితే రోగం నయమవుతుందనుకునే యోచనలో చాలా మంది ఉంటారు. అయితే అలా వైద్యం పొందాలనుకోవడం సరికాదంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల తాత్కాలికంగా రోగం తగ్గినా.. దీర్ఘకాలంలో ఇబ్బంది పడతారని వివరిస్తున్నారు. మెడిసిన్? చదివిన వారికి రోగం తీవ్రత, దానికి ఏ మందులు వాడాలి? ఎన్ని రోజులు వాడాలో తెలుస్తుందని.. వైద్యవిద్య చదవకుండా మందులు ఎవరిచ్చినా తప్పే అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు ఉంటారని.. అక్కడ మంచి వైద్యం, ఉచిత ఔషధాలు లభ్యమవుతాయంటున్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తే ఇబ్బందులే: చాలా మంది ఎటువుంటి ప్రిస్క్రిషన్? లేకుండా నేరుగా ట్యాబెట్లు వాడుతుంటారు. అయితే ఇలా చేయడం తప్పంటున్నారు నిపుణులు. అంతేకాదు అలా విక్రయించినా ఇబ్బందులు తప్పవంటున్నారు. ఎందుకంటే రోగి మానసిక పరిస్థితి, అతని ఆరోగ్య ఇబ్బందులు, ప్రశాంతత కోసం కొన్ని రకాల టాబ్లెట్లను వైద్యులు సిఫార్సు చేస్తారని.. వాటిల్లో నిద్ర మాత్రలు, మత్తునిచ్చే టాబ్లెట్లు, ఇంజెక్షన్లకు విధిగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ అవసరం అంటున్నారు. ఆ మందులు నిర్దేశిత కాలానికే వేసుకోవాలని.. అతిగా వాడినా ప్రాణాలకు ముప్పే అంటున్నారు. ఇక నిద్ర మత్తునిచ్చే మందులు, అబార్షన్ కిట్లు, వయాగ్రా మాత్రలు వైద్యుడి చీటీ లేకుండా విక్రయించడం నేరంగా చెబుతున్నారు. ఈ విషయంలో ఉల్లంఘనలకు పాల్పడినట్లు ఔషధ తనిఖీ అధికారులు పరిశీలన, తనిఖీల్లో తేలితే షాపు లైసెన్స్ 3 రోజుల నుంచి గరిష్ఠంగా 10-15 రోజులు సస్పెండ్ చేస్తారని చెబుతున్నారు. కోర్సు పూర్తయ్యే దాకా వాడాలి: వైద్యులు సూచించిన విధంగా కొందరు పూర్తిస్థాయిలో మందులు వేసుకుంటే... మరికొందరు మాత్రం ఒకట్రెండు రోజులు వేసుకోగానే జబ్బు తగ్గుముఖం పట్టిందని ఆపేస్తారు. కానీ సగంలోనే మందులు ఆపేయడం వల్ల అతని శరీరంలోని క్రిములు పూర్తిగా పోవని.. దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు ఆ వ్యాధి వ్యాపించే ప్రమాదం ఉందంటున్నారు. అందుకే ప్రిస్క్రిషన్?లో రాసిన ప్రకారం పూర్తిగా మందులు వేసుకుని డాక్టర్ సూచనలు, సలహా మేరకు ఆపాలంటున్నారు. సొంత వైద్యం సరికాదు: రక్తపోటు, మధుమేహం వంటివి బయటపడగానే కొందరు ఆసుపత్రులకు వెళ్లకుండా తినే ఆహారంలో ఉప్పు, కారం, నూనెలు వగైరా తగ్గించేస్తారు. కానీ ఇలాంటి సొంత వైద్యాల జోలికి అసలు వెళ్లకూడదంటున్నారు నిపుణులు. వైద్యుల సూచన, సలహాల మేరకు వాటిని నియంత్రించుకోవాలని వివరిస్తున్నారు.

# డే పాస్‌తో ఆర్టీసీ బస్సు, మెట్రో రైలులో ప్రయాణించిన మంత్రులు

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పలువురు మంత్రులతో కలిసి ఈరోజు మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా భట్టివిక్రమార్క మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ రవాణాను మరింత సులభతరం చేయడం కోసం ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో దీనిని ఆటోలు, క్యాబ్‌లకు అనుసంధానించే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. శనివారం డే పాస్‌తో మంత్రులతో కలిసి ఆయన ఆర్టీసీ బస్సులో బేగంపేట మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తనతో పాటు ప్రయాణించిన మంత్రులకు, భట్టి విక్రమార్క కాంబో పాస్ కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజా రవాణా వైపు ప్రయాణికులను ఆకర్షితులను చేయడం కోసం ఈ పాస్ తీసుకొచ్చినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రస్తుతం వీటిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలపై ఆర్థిక భారం పడకుండా చూస్తామని తెలిపారు. కాంబో పాస్‌పై ప్రయాణించిన మంత్రుల్లో వివేక్, అజారుద్దీన్ తదితరులు ఉన్నారు.

# పోలీసు ఉద్యోగ ఆశావహులకు ఉచిత శిక్షణ

**-అక్టోబర్ 4న నాలుగు కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్ష**

**సూర్యాపేట, అక్టోబరు 03 (తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి):**



పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు సూర్యాపేట జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్, ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ తెలిపారు. శిక్షణకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు అక్టోబరు 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నాలుగు కేంద్రాల్లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థులకు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, కోదాడ నియోజకవర్గ అభ్యర్థులకు కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల, హుజూర్‌నగర్ నియోజకవర్గ అభ్యర్థులకు గ్రీన్‌వుడ్ పాఠశాల, తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థులకు తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు సమర్పించిన దరఖాస్తు, ఉచిత శిక్షణ దరఖాస్తు, ఆధార్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు సూచించారు. స్క్రీనింగ్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన 400 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. సూర్యాపేట, కోదాడలో చెరో 200 మందికి శిక్షణ అందించనున్నారు. ఇండోర్, అవుట్‌డోర్ శిక్షణతో పాటు రాత పరీక్షకు అవసరమైన అంశాలపై బోధన, స్టడీ మెటీరియల్, నిష్ణాతులైన శిక్షకులతో శిక్షణ అందించనున్నట్లు కలెక్టర్, ఎస్పీ తెలిపారు. పరీక్షకు వచ్చే అభ్యర్థులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ సూచించారు.

# అమ్మ ఋణం తీర్చుకోలేనిది

**-అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి**
**-ఎర్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్**
**-ఆచార్య జగన్ మోహన్**
**-"ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపుతో మొక్కలు నాటే కార్యక్రమం**

**కొత్తగూడెం అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):**






ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన "ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపు మేరకు కొత్తగూడెం కార్పొరేషన్ 12వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎర్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జగన్ మోహన్ తన తల్లి లక్ష్మీకుమారి పేరుతో మొక్కను నాటారు. తల్లి పేరుతో మొక్క నాటి.. పర్యావరణాన్ని కాపాడుదాం "మనల్ని ఈ లోకంలోకి తీసుకురావడానికి తల్లి అనుభవించిన ప్రసవ వేదనకు మనం ఎప్పటికీ ఋణపడి ఉంటాం. అందుకే ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలి. ఆ చెట్టు ద్వారా ప్రయోజనం పొందే వారి దీవెనల రూపంలో తల్లి ఖాతాలో పుణ్యాలు చేరేలా చేయాలి" అని ఆచార్య జగన్ మోహన్ అన్నారు. మొక్కల వెంకటయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే మూలాధారమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మోడ్రన్ ఇఖ్రా పాఠశాల ముందంజలో ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తల్లి పేరుతో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో: పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, సౌమ్య, ఈశ్వర్, లక్ష్మీ ప్రసన్న, రుబీనా, నసరత్, సల్మా, ఖాజా, పర్యావరణ విద్యార్థి మురారి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండ

**-మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు**

**మంగపేట, అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక):**



ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలతో శనివారం తిమ్మంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మోదుగు శ్రీలత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అంబేద్కర్ సంఘం జిల్లా కో-కన్వీనర్ మోదుగు బాబు కుటుంబ సభ్యులను ఓదార్చి, శ్రీలత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశదిన కర్మల నిర్వహణ నిమిత్తం ఒక బియ్యం బస్తాతో పాటు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు దుర్గం నరసింహారావు, దుర్గం వెంకటేశ్వర్లు తండ్రి దుర్గం చిన్నమల్లయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయం అందించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టకాలంలో వారికి తోడుగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నపెల్లి రాంబాబు, దేవస్థాన డైరెక్టర్లు పూజారి సురేందర్, బోడ బొరయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు, జిల్లా యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మైప లాలయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బసారీకారి హరికృష్ణ, ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు పుల్లూరి తిరుపతి, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత




**- పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ కుమార్,**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )**




వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి సతీష్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లి డి ఎఫ్ ఓ ఆదేశాల మేరకు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రేంజ్, మంథని రేంజ్ సిబ్బంది పెద్దపల్లి పోలీస్ తో కలిసి సంయుక్తంగా పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్, రైడ్ నిర్వహించి వేటకు ఉపయోగించు వలలు క్లచ్ వైర్లు జాలీలు ఉచ్చులు కత్తులు ఇనుప కేజులు నైలాన్ తాళ్ళు, బైండింగ్ వైర్ లు సీజ్ చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులతో వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అడవులను నరకడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని, అటవీ సంపదను కాపాడడంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎవరైనా అక్రమంగా అడవిలో వన్యప్రాణులను వేటాడితే వేటాడిన వారిపై ఉక్కు పాదం మోపుతామని ఎఫ్ఆర్ఓ సతీష్ కుమార్ హెచ్చరించారు. అనంతరం బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి ఎఫ్ ఆర్ ఓ టి. సతీష్ కుమార్ తో పాటు ఎం వినయ్ నాయక్ అటవీ క్షేత్ర అధికారి మంథని డిప్యూటీ రేంజ్ అధికారులు పి దేవదాస్ ఎన్ రమేష్ జే తిరుపతి జి కొమురయ్య, సెక్షన్ అధికారులు ఎస్డి రహమతుల్లా ఎం నరసయ్య హెచ్ మంగీలాల్ , ఎండి అమిరుద్దీన్,రవి, ముదస్సర్ షా , బీట్ అధికారులు జి.రామ్మూర్తి ఎస్ మెగరాజ్, పవన్ ప్రదీప్ తిరుపతి మాధురి రంజిత శ్రీకాంత్ అక్తర్ పాషా రామ్ సింగ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడీవో సురేందర్ గౌడ్..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 3**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజున పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు. -10 -2026 రోజున పుష్ప గార్డెన్ లో జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఆధ్వర్యంలో జరుగు జాబ్ మేళాకు గ్రామాలలోని నిరుద్యోగులను గుర్తించి వారితో దరఖాస్తు చేయించి తప్పనిసరిగా వారిని తీసుకొని భూపాలపల్లి లోని పుష్ప గార్డెన్ లో ఉదయం 9 గంటలకం హాజరగున్నట్లు చూచుటకు ఆదేశించిన ఎంపీడీవో సురేందర్ గౌడ్, మరియు ఈ విషయాన్ని ప్రతి రోజు మీ మీ గ్రామపంచాయతీలో ఉన్నటువంటి మైకుల ద్వారా అనౌన్స్ చేయడం టాం టాం ప్రతి రోజు చేయవలసిందిగా గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఉద్యోగ అర్హతలు పదవతరగతినుండి పీజీ వరకు ఐటిఐ, బీటెక్ ఎంటెక్ జాబ్ మేళాకు 300 పైగా కంపెనీలు వస్తున్నాయి ఆయా కంపెనీలో మీ అర్హత తగినట్లు ఉద్యోగం కల్పించుటకు ఏర్పాటు చేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ మీ యొక్క దరఖాస్తును పంచాయతీ సెక్రటరీ ద్వారా కానీ ఆన్లైన్ ద్వారా గాని సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీం మండల పరిషత్ అభివృద్ధి అధికారి , ఎంపీ ఓ సహాయక ఇంజనీయర్, ఎలక్ట్రికల్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏపీఎం, ఎల్ కేపీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో ఆరోగ్య శిబిరం



**సూర్యాపేట, అక్టోబర్ 3, తెలంగాణ పత్రిక , జిల్లా ప్రతినిధి :**

భారత ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ప్రణామ్ డే కేర్ సెంటర్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, డే కేర్ సెంటర్ నిర్వాహకురాలు శ్రీమతి ఇరిగి కోటేశ్వరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ల ఆరోగ్య పరిరక్షణ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. వృద్ధులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ అమీర్ ఖాన్, సమాచార హక్కు రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ వీపురి సుదర్శన్, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ జిల్లా ఉపాధ్యక్షులు స్వామి బుచ్చయ్య, సీనియర్ వ్యాపారవేత్త మిల్లర్ గుడిపాటి అంజయ్య, వెంపటి లక్ష్మీకాంతరావు, దేవులపల్లి ప్రేమ్ సాగర్, గుండా అశోక్ కుమార్, ముదిరెడ్డి లింగారెడ్డి, తాటికొండ వీరయ్య, మహంకాళి సోమయ్య, దాచేపల్లి సుజాత, కంచర్ల లీల, ఇందిరా, భాగ్యమ్మ, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి జిల్లా సహాయ కార్యదర్శి మన్యం యాదగిరి, బుద్ధ శ్రీనివాస్, వాసా నాగేశ్వరరావు, శివరాత్రి ముత్యాలు, డే కేర్ సెంటర్ సిబ్బంది శోభారాణి, రజిని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమద్ది ఉపేందర్ రెడ్డి అనుసంధానకర్తగా వ్యవహరించారు.

# బీజేపీ సంఘటనా మంత్రికి కోదాడలో ఘన స్వాగతం

**సూర్యాపేట , అక్టోబరు 03, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి:**



బీజేపీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సంఘటనా మంత్రిగా నియమితులైన శ్రీ మధుకర్ నూకల గారు తొలిసారిగా తెలంగాణలో అడుగుపెట్టిన సందర్భంగా కోదాడలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుకర్ నూకల గారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వంలో మరింత కృషి జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మధుకర్ నూకలకు అభినందనలు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





-స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో రూ.1.15 కోట్లతో చైతన్య జ్యోతి పెట్రోల్ పంపు
-మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు
-పెద్దపల్లి నియోజకవర్గంలో 15,715 స్వశక్తి సంఘాలకు రూ.33.42 కోట్ల రుణాలు
-మహిళల ఆర్థికాభివృద్ధికి ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు, చిరు వ్యాపారాల్లో అవకాశాలు
-యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి
-సుల్తానాబాద్ లోని భూపతిపూర్ వద్ద ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్‌ను జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 03 ( తెలంగాణ పత్రిక )

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వావలంబన దిశగా తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో సుమారు రూ.1.15 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన చైతన్య జ్యోతి పెట్రోల్ పంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణాం వు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ పంపులు ఏర్పాటు చేయడంతో పాటు చిన్న దుకాణాలు, టిఫిన్ సెంటర్లు, స్కూల్ యూనిఫామ్‌ల కుట్టు కేంద్రాలు తదితర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. పెద్దపల్లి నుంచి స్వశక్తి సంఘాల మహిళల ఆధ్వర్యంలో 7 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని ప్రభుత్వ విప్ తెలిపారు. మహిళలు రైస్ మిల్లులు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా మరిన్ని ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో స్వశక్తి సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 15,715 స్వశక్తి సంఘాలకు రూ.33.42 కోట్ల మేర రుణాలు అందించామని వివరించారు. మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు బీమా భరోసా కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో సహజ మరణానికి రూ.30 వేల వరకు, ప్రమాద మరణానికి రూ.70 వేల వరకు బీమా సౌకర్యం ఉండేదని, అనంతరం ఈ పథకం నిలిచిపోయిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం సహజ మరణం సంభవించిన మహిళలకు రూ.2 లక్షల రుణ బీమా, ప్రమాదవశాత్తు మరణించిన మహిళలకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తోందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 99 మంది మహిళలు సహజ మరణం చెందగా వారి కుటుంబాలకు రూ.75 లక్షల మేర రుణ బీమా ప్రయోజనం అందించామని, ఆరుగురు మహిళలు ప్రమాదవశాత్తు మరణించగా వారి కుటుంబాలకు రూ.60 లక్షల ప్రమాద బీమా అందించామని ప్రభుత్వ విప్ తెలిపారు. ప్రతి మహిళా సమావేశంలో ఈ వివరాలను తెలియజేసి, ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఐకేపీ కేంద్రాలను స్వశక్తి సంఘాల మహిళలు నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ఐకేపీ కేంద్రాల నిర్వహణలో ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితులు ఉన్నాయని, దీంతో నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంచి వర్షపాతం నమోదైనప్పటికీ గత సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం నీటి లభ్యత తక్కువగా ఉందన్నారు. ఇతర జిల్లాల్లోని చిన్న చెరువుల్లో కూడా నీటి లభ్యత తక్కువగా ఉందని చెప్పారు. గత యాసంగిలోనే గ్రామాల్లోని చెరువులను నింపేందుకు ప్రభుత్వం నీటిని విడుదల చేసిందని తెలిపారు. ఈ యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ సూచించారు. ఆయిల్‌పామ్, కూరగాయలు, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురిస్తే వరి సాగు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూగత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. స్వశక్తి సంఘాల మహిళలకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, జిల్లాలో ఇప్పటివరకు ఆరుగురు సభ్యులు ప్రమాదాల్లో మరణించగా వారి కుటుంబాలకు రూ.60 లక్షల బీమా అందించామని తెలిపారు. సహజ మరణం సంభవించిన మహిళలకు రూ.2 లక్షల రుణ బీమా సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. మహిళలకు విహబ్, పెట్రోల్ పంపులు తదితర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. మంథనిలో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాల విధానాన్ని తిరిగి అమలు చేస్తున్నామని చెప్పారు. స్వశక్తి సంఘాల మహిళలకు సుమారు రూ.33 కోట్ల మేరకు వడ్డీ రాయితీ ప్రయోజనం అందించామని తెలిపారు. వడ్డీలేని రుణాల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు.

**టాస్క్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన**

మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు టాస్క్ ద్వారా ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో సుమారు 3,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించగా, వారిలో సుమారు 60 శాతం మంది మహిళలేనని చెప్పారు. డిగ్రీ, పీజీ చదివిన మహిళలను గుర్తించి వారికి రుణాలు అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లి ఉద్యోగం చేయలేని మహిళలకు జిల్లాలోనే వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

**ఒంటరి మహిళలకు ఆయిల్‌పామ్ సాగులో ప్రత్యేక ప్రోత్సాహం**

ఒంటరి మహిళలకు ప్రత్యేకంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయిల్‌పామ్ మొక్కలు, డ్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తుండగా, మిగిలిన 10 శాతం వాటాను కూడా జిల్లా యంత్రాంగం భరించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు మరిన్ని కొత్త మార్గాలను సూచిస్తే వాటిని కూడా ప్రోత్సహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రరీ చైర్మన్ అన్నయ్య గౌడ్, డీఆర్డీఓ కలిందిని, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, స్వశక్తి సంఘాల మహిళలు, తదితరులు ,పాల్గొన్నారు.





# నందనంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సౌజన్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ మూడు.

భువనగిరి: భువనగిరి మండలం నందనం గ్రామంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆర్థిక సహాయంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలోని ప్రధాన ప్రాంతాలు, రహదారులపై కార్యక లాపాలను పర్యవేక్షించేందుకు కెమెరాలు ఉపయోగకరంగా ఉంటా యని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగెల్లి గిరిజ-రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ఫకీర్ కొండల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ములుగు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ మట్ట పారిజాత శంకర్ బాబు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రమౌళి, గ్రామ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్ట అంజయ్య గౌడ్, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ 1 లో ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్

-బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్ సప్పిడి ఇందిరా..





జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 3

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం లోని పెద్దకోమటిపల్లి గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య లక్ష్మి కమిటీ మీటింగ్ మరియు చిన్నారులకు బాలామృతం పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ సప్పిడి ఇందిరా వార్డు మెంబెర్ మెరుగు సురేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు మెరుగు శారద, అంగన్వాడి టీచర్ ఎస్ పరమేశ్వరి, ఆయా ఎస్ ప్రభావతి, ఆశ వర్కర్ బి ఉమాదేవి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ముధోల్:03అక్టోబర్(తెలంగాణ పత్రిక)



రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది ఆస్పత్రికి తరలించారు. భైంసా పట్టణానికి చెందిన శంకర్ బీడీ కంపెనీ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై ముధోల్ నుండి తానూర్ వైపు వెళ్తుండగా అకస్మాత్తుగా ఆవు రావడంతో కొమ్ము ఛాతికి తగలడంతో శంకర్ తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో స్థానికులు గమనించి 108 అంబులెన్స్ కు సమాచారం అందజేశారు. వెంటనే 108సిబ్బంది భీమ్ రావు, వెంకటేష్ లు ప్రథమ చికిత్సలు చేసి భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





-త్వరితగతిన పెద్దపల్లి బస్ డిపో పనులు పూర్తి చేయాలి
-ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
-కూనారం రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలి
-బైపాస్ రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు పరిహారం అందించాలి
-అప్పన్నపేట, రాఘవపూర్, పెద్దపల్లి, కూనారంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో కొనసాగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను, రాఘవపూర్ గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి భవనాన్ని, పెద్దపల్లి బస్ డిపో నిర్మాణ పనులను, కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

**బైపాస్ రోడ్డు పనులను వేగవంతం చేయాలి**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో కొనసాగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచి, పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆదేశించారు.

**ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి**

రాఘవపూర్ గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. భవన నిర్మాణ పనులు పూర్తయినందున ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి భవనాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. భవనానికి సంబంధించిన అప్రోచ్ రోడ్డును పరిశీలించి, అవసరమైన మరమ్మతు పనులను చేపట్టి రాకపోకలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**త్వరతిగతిన బస్ డిపో పనులు పూర్తి చేయాలి**

పెద్దపల్లి బస్ డిపో నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బస్ డిపోలో ప్రయాణికులు, సిబ్బందికి అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలో బస్ డిపో నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

**కూనారం రైల్వే ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేయాలి**

కూనారం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫ్లైఓవర్ పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ వైరింగ్, విద్యుత్ స్తంభాల మార్పిడి పనులను త్వరితగతిన పూర్తి చేసి, తదుపరి నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలి**

జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పెండింగ్ పనులను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఈ పర్యటనలో పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, డీఈ రమణారెడ్డి, ఏఈ రాజ్‌కుమార్, ఈఈ పీఆర్ శంకరయ్య, గోదావరిఖని డిపో మేనేజర్ కవిత, రైల్వే జేఈ జానకిరెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ భవ్ సింగ్, తహసీల్దార్ రాజయ్య,సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.





# ఆరోపణలకు ఆధారాలు చూపాలి

-మాజీ చైర్మన్ కొత్త సోమశేఖర రావు.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 03.



కోటగిరి మండలంలోని ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవహారాలపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎత్తొండ క్యాంప్‌లో గురువారం పలువురు రైతులు సమావేశమయ్యారు. సొసైటీ మాజీ చైర్మన్ సోమశేఖరరావుపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపించాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ఢిల్లీ పర్యటనలు చేపట్టామని, వాటి ఖర్చులు మహాజన సభ ఆమోదంతోనే నమోదు చేసినట్లు సోమశేఖరరావు వివరించారని తెలిపారు. 51 ఎంక్వయిరీ రాజకీయ ప్రేరేపితమని, పాలకవర్గం వాంగ్మూలాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకోలేదని ఆయన పేర్కొన్నట్లు చెప్పారు. న్యాయవాదుల ఖర్చులను సొసైటీ నిధుల నుంచి కాకుండా తానే వ్యక్తిగతంగా భరించానని స్పష్టం చేసినట్లు తెలిపారు. 2019--2023 ఆడిట్ నివేదికల్లోని వ్యత్యాసాలపై సమగ్ర విచారణ జరపాలని రైతులు కోరారు. ఐదు గ్రామాల రైతుల ప్రతిపాదన మేరకే సోమశేఖరరావు పేరును సొసైటీ చైర్మన్ పదవికి సూచిస్తున్నామన్నారు. సుమారు 200 మంది రైతులు పోచారం శ్రీనివాస రెడ్డిని కలిసి రైతుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు దేశాయ్ బర్ల గోవింద్ శంకర్ దశరథ్ బర్ల హనుమంతు గంగుల స్వామి అరుణ్ మీర్జాపూర్ చిన్న సాయన్న సూరిబాబు రమేష్ మున్వర్ కిష్టయ్య దాదు రాజేష్ కన్నా శ్రీనివాస్ గంగారం సాయిబాబా ఐదు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు వెళ్తూ అనంతలోకాలకు

-అనంతగిరి ఘాట్‌రోడ్డులో ట్రావెల్స్ బస్సు బోల్తా.. ముగ్గురు మృతి

తెలంగాణ పత్రిక ( అక్టోబర్ 03) వికారాబాద్ జిల్లా:



బంధువు అంత్యక్రియలకు వెళ్తున్న కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంది. వికారాబాద్ జిల్లా అనంతగిరి ఘాట్‌రోడ్డులో ప్రయాణికులతో వెళ్తున్న ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది. పటాన్‌చెరు నుంచి వికారాబాద్ జిల్లా పరిధిలోని చింతకుంటకు బంధువు అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ప్రయాణికులు బస్సులో బయలుదేరారు. బస్సులో మొత్తం 54 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. అనంతగిరి ఘాట్‌రోడ్డులో ప్రయాణిస్తున్న సమయంలో బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, మృతులు మరియు క్షతగాత్రుల పూర్తి వివరాలు అధికారుల నుంచి తెలియాల్సి ఉంది. అంత్యక్రియలకు వెళ్లాల్సిన కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్సీ ఎస్టీ అభివృద్ధి సంఘం జిల్లా అధ్యక్షులుగా బందు వెంకన్న

పాలకుర్తి /తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య



మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలానికి చెందిన వెలికట్టే గ్రామ వాసి బందు వెంకన్న ఈరోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు అన్ని ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ అభివృద్ధి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గడిపే రాములు తెలిపారు ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్,, బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు, నీళ్లు తాగే హక్కు,ఓటు హక్కు మాట్లాడే హక్కు చదువుకునే హక్కు, ఉద్యోగ రాజకీయ హక్కు, అన్యాయానికి తిరగబడే హక్కు ప్రతి పేదవాడు స్వేచ్ఛగా జీవించే హక్కును ఆయన రాజ్యాంగపరంగా హక్కును పొందుపరచడం జరిగింది అలాగే నిజమైన ఎస్సీ ఎస్టీ కేసులైన వారిపై ఎంతటి ధనవంతుడైన బలవంతుడైన తప్పు చేస్తే శిక్ష అనుభవించాలి ఎస్సీ ఎస్టీ కేసును మనం నిజాయితీగా నిజాలు తెలుసుకొని పరిష్కరించాలి అన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను నాకు అప్పగించినందుకు ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ,ఎస్టీ కేసులను నిర్వేర్యం చేయకుండా చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా పోరాటం చేస్తామని నిజాయితీగా ఎస్సి, ఎస్టి అభివృద్ధి సంఘము బాలో పితానికి తోడ్పడుతానని మీరు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదములు అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తోట ఆగన్న ఆధ్వర్యంలో

-బి.ఆర్.ఎస్. పార్టీలో చేరికలు.



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 03.

పోతంగల్ మండలంలోని కొల్లూర్ సుంకిని గ్రామాలకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బాన్సువాడ నియోజకవర్గ పరిశీలకులు తోట ఆగన్న ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే స్వగృహం నందు పార్టీ కండువా కప్పుకొని భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాటాడుతూ..... బాన్సువాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు.రాష్టంలో రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేన్నని దీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో బాన్సువాడ నియోజకవర్గం నందు బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు పొతంగల్ కోటగిరి రుద్రూర్ వర్ని మండలాల నాయకులు మోరే కిషన్ తెల్ల రవికుమార్ సుధాం నవీన్ గాండ్ల మధు ఏజాజ్ ఆరిఫ్ మాజీ ఎంపీటీసీ సాయిలు అప్రోచ్ కురుమ సాయిలు ఇమ్రాన్ ఆటో యూనియన్ అధ్యక్షులు సద్దాం జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మీడియా సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 3

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రక్షణ సేన అధ్యక్షులు సముద్రాల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు సంబంధించిన పలు అంశాలు, తెలంగాణ రక్షణ సేన చేపట్టనున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ రక్షణ సేన నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి ప్రజలతో మమేకమై పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రక్షణ సేన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వీరన్న, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ కనగాల చైతన్య, తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్


# లే...లే....లే.....నారాజా...

-విధులు నిర్వర్తించే సమయం

-నిద్రలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మెదక్ శాఖ మేనేజర్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 అక్టోబర్



విధులు నిర్వర్తించే సమయంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ జోరు గా నిద్రలో జారుకు న్నాడు. మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్క్ ఎదురుగా ఎస్ వి కాంప్లెక్స్ లో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖ బ్యాంకు సేవాలు నిర్వర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకే కాకు ండ మెదక్ పట్టణంలో కూడా ఈ బ్యాంక్ సేవలు అందిస్తోంది.నిత్యం రద్దీగా ఉందే ఈ బ్యాంకు లో పనిచేసే సిబ్బంధీ ఖాతాదారులు తమ తమ పనుల్లో ఉండగ మేనేజరు మాత్రం ఇవన్నీ తనకేమి పట్టనట్టు హాయిగా నిద్రపోతున్నాడు.పబ్లిక్ హాలిడేలు, రెండవ నాల్గవ శనివారాలు,అధివారాలు,పండగలు సమ్మెలు,అంటూ పలు సెలవలు బ్యాంకు వాల్లకు ఉన్నా కొత్తగా మొన్న సోమవరం నుండీ బుదవారం వరకు సమ్మే ప్రకటించారు. అందులో ముఖ్యమైనా సమస్య ప్రతి శనివారం సెలవు కావలని.బ్యాంకు నిర్ణీత వేళలా కాని ముందు కానీ తరువాత కానీ ఒక నిమిషం అలస్యమైన ఒప్పుకొని వీరు బ్యాంక్ పని చేయాల్సిన సమయంలో ఒక మేనేజర్ నిద్రలోకి జరుకోవడముతో బ్యాంకు ఖాతదారులు విస్తుపోయి చూశారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



నంగునూరు, అక్టోబరు 3( తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, ఆరోగ్యాన్ని కాపాడటం, ఆకలి కారణంగా చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడటం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు, వారి విద్యా ప్రగతికి కూడా ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపజేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఈ పథకాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యస్.శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, సి.హెచ్. రజని, ప్రభాకర్, స్వాతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

-ఘనంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం

ముధోల్:03అక్టోబర్(తెలంగాణ పత్రిక)



సమతుల్య ఆహారం తీసుకోవడం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ముధోల్ సిడిపివో రాజశ్రీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ పశు పతినాథ్ ఆలయ ఆవరణలో పోషణ్ అభియాన్ కా ర్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు. ముందుగా జ్యోతి ప్రతిపాదన చేసి చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల ఆరోగ్యకరమైన ఎదుగు దలకు అవసరమైన ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, పీచు పదా ర్థాలు తదితర పోషకాలు అందేలా రోజువారీ ఆహారంలో వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోవా లన్నారు.తృణధాన్యాలు, చిరుధా న్యాలు, పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు,పాలు, గు డ్లు, గింజలు, విత్తనాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవడం ఆరో గ్యానికి మేలు చేస్తుందని పేర్కొ న్నారు. గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ యూడీసీ విజయ్ కుమార్, ఉపసర్పంచ్ కోరి లావణ్య, సూపర్వైజర్లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగి ఫణి చంద్రశేఖర్ పై అర్ధరాత్రి దాడి అమానుషం

-విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాంజీ నాయక్ ఆందోళన

సారంగాపూర్, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):






జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల్ సెక్షన్ పరిధిలోని సారంగాపూర్ సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎల్ఎంఓ ఫణి చంద్రశేఖర్‌పై శు క్రవారం రాత్రి 11.30 గంటల సమయంలో జరిగిన దాడిని విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. రాజు అనే వ్యక్తి రోజు మద్యం సేవిస్తూ మందు బాటిల్స్ ను సబ్ స్టేషన్ ఆవరణలోకి విసరడంతో పలుమార్లు రాజును చంద్రశేఖర్ మందలించాడు. రాజును పలుమార్లు మందలించడం తో మనస్సులో కక్ష పెట్టుకున్న రాజు ఇనుప రాడ్ తో చంద్రశేఖర్ పై రాత్రి చేశాడు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడం అమానుషమని ఇలాంటి ఘటనలు ఉద్యోగుల భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు 327 విద్యుత్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యదర్శి నూనావత్ రాంజీ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ ఉద్యోగులపై దాడులకు పాల్పడటం దురదృష్టకరమన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ఫణి చంద్రశేఖర్‌పై దాడికి పాల్పడిన రాజు పై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆత్మగౌరవం భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# సేవా సంకల్ప అభియాన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం





-బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్

జగిత్యాల, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్' లో భాగంగా బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నారపాక అశోక్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ భోగ శ్రావణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, పూదరి అరుణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు చింతకుంట చెరువు పరిసరాలను శుభ్రం చేసి చెత్త చెదారాన్ని తొలగించి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ తమ ఇల్లు వీధి గ్రామం పట్టణం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛతను ప్రజా ఉద్యమంగా మార్చే లక్ష్యంతో ప్రారంభించిన స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ మహిళ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పురుష పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేసి వారి పట్ల గౌరవాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్, జగిత్యాల మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి, కౌన్సిలర్లు సిరిపురం లత శ్రీనివాస్, నిమ్మల నాగరాజు, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్, సర్ జగిత్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విఠలేశ్వర్ మందిరం వద్ద అన్ని సౌకర్యాలను కల్పించాలని సర్పంచ్ కు వినతిపత్రం పత్రం అందజేత

-శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 03.



కోటగిరి మండల కేంద్రంలోని 25వ.సంవత్సరాల రజతోత్సవాలలో కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ.తేదీ నుండి 21 తేది వరకు జరగబోయే శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీవిఠలేశ్వర మందిరం వద్ద పారిశుధ్యం, తాగునీరు,వీధి దీపాలు, చెత్తబండి రాత్రి వేళలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీధి దీపాలను ప్రతిరోజు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని, స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ కు గ్రామపంచాయతీ కార్యాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శతచండీ యాగం దృష్ట్యా జీవహింస నిషేదిచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.విట్టలేశ్వర్ మందిరం వద్ద శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని తెలిపారు. శ్రీ విఠలేశ్వర మందిరం పరిసర ప్రాంతాల్లో ప్రతినిత్యం భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయ న్నారు. జీవహింస నిషేధం పై తీర్మానం చేసి ఈ నెల 15వ తేది నుండి 18వ తేది వరకు శతచండీ యాగం నిర్వహించబడుతున్న శుభ సందర్భంగా గ్రామ ఆధ్యాత్మిక శ్రేయస్సును కాపాడేందుకు ఆ రోజుల్లో గ్రామం నందు మేకలు, పశువులు, కోళ ్ళలను కోయకుండా మాంసం విక్రయాలు జరగకు ండా అధికారికంగా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి తీర్మానం చేసి, దండోరా వేయిం చాలని సర్పంచ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి శరన్నావరాత్రి కమిటీ సభ్యులు కాపుగాండ్ల శ్రీనివాస్ సతీష్ చిన్న అరవింద్ శ్రీనివాస్ గౌడ్ సా యిలు వడ్ల విట్టల్ శ్యామ్ విట్టల్ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్‌లో భాగంగా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి: ఎంపీడీవో వేదవతి

పాలకుర్తి, అక్టోబర్03(తెలంగాణ పత్రిక):



పాలకుర్తి ఎంపీడీవో వేదవతి సూచనల మేరకు పాలకుర్తి మండలంలో స్వచ్ఛభారత్ మన చుట్టుపక్కల పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వ హించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టారు.స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మొదటి రోజు పాఠశాలల పరిసరాలను ప్రత్యేకంగా శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాలల ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించి, పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని అన్నారు. గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.స్పెషల్ డ్రైవ్‌లో పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నరసయ్య, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చిదురాల శ్రీనివాస్, వార్డు సభ్యులు మామిండ్ల కవితా శోభన్ బాబు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది గాదె పాక పరంజ్యోతి, అంజద్ ఖాన్ పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే రోజుల్లో కూడా మండలంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బస్వాపూర్ లో అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

-బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 03.





కోటగిరి మండలంలోని బస్వాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన టేకుల గంగారం అనే వ్యక్తి అనారోగ్యంతో శనివారం నాడు మృతి చెందాడు.ఈ విషయం తెలుసున్న బి ఆర్ ఎస్ నాయకులు అంత్యక్రియల కోసం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఐదువేల రూపాయలు, మాజీ ఎంపీటీసీ సుమతి శివకాంత్ 5వేల రూపాయలను ఇద్దరు కలసి 10వేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా తెల్ల రవికుమార్ మాట్లాడుతూ... మృతుని కుటు ంబాలకు ఆర్థిక సహాయం అందించినం దుకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు, మాజీ ఎంపీటీసీ కోలీ సుమతీ శివకాంత్ గార్లకు ప్రత్యే క కృతజ్ఞ త ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోటగిరి ఉమ్మడి మండల్లాల బి.ఆర్.ఎస్. నాయకు లు తెల్ల రవికుమార్ సూధం నవీన్ గ్రామ బి.ఆర్. ఎస్. నాయకులు దేగాం శ్రీనివాస్ మహాదేవ్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అప్రమత్తతే రక్షణ

**-ఆగ్రహపహాడ్, చౌల్లపల్లిలో వైద్య శిబిరాలు**

**ఆత్మకూరు: అక్టోబర్ 03, (తెలంగాణ పత్రిక):**





జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య సూచనల మేరకు, ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. స్పందన ఆదేశాలతో ఆగ్రహపహాడ్, చౌల్లపల్లి గ్రామాల్లో శనివారం ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారులు డా. నర్సింగరావు, డా. పుష్పలీల ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులు, జ్వరాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. ఈ సందర్భంగా డా. నర్సింగరావు మాట్లాడుతూ వేడి ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. నిల్వ నీటిపై మూతలు ఏర్పాటు చేసుకోవాలని, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వర బాధితుల ఇళ్ల పరిసరాల్లో డ్రై డే నిర్వహించి, పైరేత్రం పిచికారీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.

## తెలంగాణ డిప్యూటీ స్పీకర్ జటోత్ రామచంద్రనాయక్ చేతుల మీదుగా గ్లోబల్ హ్యూమనిటేరియన్ అవార్డు అందుకున్న మీసాల మల్లికార్జున్

**తెలంగాణ పత్రిక డిండి అక్టోబర్ 3**







డిండి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మీసాల మల్లికార్జున్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు టీచర్ గానే కాకుండా సామాజిక సేవకుడుగా కూడా తనవంతుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. విద్యార్థి వికాసమే లక్ష్యంగా అంకితభావంతో బోధన చేస్తూ ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా, ఒక దైవ కార్యంగా భావిస్తూ విద్యాబోధన కొనసాగిస్తూ విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ కలిగి, శ్రద్ధ, సహనంతో సేవలందిస్తున్నారు. తనదైన బోధనా శైలితో విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. విద్యార్థుల మనసును ప్రేమతో గెలుచుకుంటూ, అభ్యసనంపై ఆసక్తిని పెంపొందిస్తూ, తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారు ఇతని సేవలు ఉపాధ్యాయ వృత్తి ఔన్నత్యాన్ని చాటుతున్నాయి. విద్యారంగంలో వీరు చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించిప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి మరియు విద్యార్థుల సంఖ్య పెంచడానికి తాను చేస్తున్న వివిధ రకాల ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ లను గుర్తించి అలాగే తన తాత గారి పేరిట ఎంసీఏ ( మీసాలచెల్లయ్య) ఫౌండేషన్ స్థాపించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాడు ఆ ఫౌండేషన్ తరపున పాఠశాలల్లో పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాలు మరియు టై బెల్టులు, మరియు 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ మరియు పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పెన్నులు జామెట్రీ బాక్సులు, అందిస్తున్నారు కొందరి దాతల సహకారంతో షూస్ ఇప్పించారు, పచ్చని చెట్లను పెంచుతూ పాఠశాల వాతావరణ ఆహ్లాదంగా ఉండేలా చూస్తున్నారు తను పనిచేసే పాఠశాలలో స్వయంగా తన చేతిరాతతో ఒక ఆర్టిస్టుగా మారి టిఎల్ఎం లను గోడలపై రాస్తూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నాడు ట్యాబ్ ఉపయోగించి పిల్లలకు డిజిటల్ పాఠాలు బోధిస్తున్నాడు వీటన్నింటిని గుర్తించి వంశీ టీవీ మరియు మోడ్ ఫౌండేషన్ వారు ఇంపాక్ట్ 2026 ఇంటర్నేషనల్ పీస్ టాలెంట్ అవార్డ్స్ లో భాగంగా గ్లోబల్ హ్యూమానిటీరియల్ అవార్డును తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ జటోత్ రామచంద్రనాయక్ మరియు దైవజ్ఞ శర్మ మరియు వంశీ టీవీ సీఈవో వంశీకృష్ణ హుషారు పిట్టలు సినిమా హీరో అన్ను తోరట్ హీరోయిన్ నేపూరు ముఖర్జీ ప్రముఖ ఆర్తో డాక్టర్ మీర్ జావద్ జార్ఖన్ మోర్డు ఫౌండేషన్ చైర్మన్ అండేకర్ శ్రీనివాస్ చేతుల మీదుగా తెలంగాణ సార్వస్వత పరిషత్ హైదరాబాదులో ఘనంగా సన్మానం చేశారు

## సింగరేణిలో స్పెషల్ కాంపెయిన్ 6 -- స్వచ్ఛతా ప్రతిజ్ఞ

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 3**





కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి మార్గనిర్దేశకాలను అనుసరించి శనివారం నాడు ఉదయం 09:30గం.లకు హెడ్ ఆఫీస్ ఆవరణలోని హెచ్.ఆర్.డి. కాన్ఫరెన్స్ హాల్ ముందు స్పెషల్ క్యాంపెయిన్ 6 కార్యక్రమంతో పాటు స్వచ్ఛతా ప్రతిజ్ఞను ఉద్యోగులందరి చేత చేయించడం జరిగింది. జనరల్ మేనేజర్ ఐడపి.ఎం. ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమంలో ముందుగా ఉద్యోగులందరికీ స్పెషల్ క్యాంపెయిన్ 6 యొక్క ఉద్దేశము దాని ద్వారా కంపెనీలో చేయతలపెట్టిన పనులను ఉద్యోగులకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా విశిష్ట అతిథి జి. దేవేందర్ జి.ఎం. సిపి-పి మాట్లాడుతూ స్పెషల్ కాంపెయిన్ 6 కార్యక్రమ మార్గనిర్దేశకాలు క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. తదుపరి ముఖ్య అతిథి కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పి అండ్ పి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా పచ్చదనంతో నిండి ఉంటేనే మనసుకు ఆహ్లాదం కలుగుతుందని, అక్కడ మనకు కొంత సమయం గడపడానికి మనసు ఇష్టపడుతుందనీ, ఒకవేళ ప్రదేశమంతా చెత్త చెదారంతో నిండి ఉంటే అక్కడ మనం నడవడానికి కూడా మనస్కరించదని ఉదహరించారు. కార్యక్రమాలు నిర్వహించుకొని కేవలం మాటలు చెప్పుకొని వదిలివేయడం మాత్రమే కాకుండా ఆచరణాత్మకంగా మనలో, మన గృహ పరిసరాలలో, మన కార్యాలయ ఆవరణలలో, మన టేబుల్ మీద కూడా పరిశుభ్రంగా ఉంచుకునేలాగా పరిసరాలను తయారు చేసుకోవాలని, "క్లీన్లినెస్ ఈజ్ గాడ్లినెస్" అని మనం చిన్నప్పుడు చదువుకున్నట్టుగానే అందరం కూడా పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ తమ తమ అధీనంలో ఉన్నటువంటి పనులను ఫైళ్లను సకాలంలో పూర్తి చేసే సింగరేణి ప్రగతికి, తద్వారా రాష్ట్ర దేశ ప్రగతికి కూడా తోడ్పడాలని అందరినీ కోరారు. అదే విధంగా ఈనెల 6వ తేదీన చేపట్టబోవు ఈ - వ్యర్థాల సేకరణ ( వి - వేస్ట్ కలెక్షన్) లో కూడా ఉద్యోగులందరూ పాల్గొనాలని తెలియజేశారు. తదనంతరం ఉద్యోగులందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథి, సంచాలకులు (పి అండ్ పి) శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు, జి.ఎం. పిడపి సి.పిడపి. ఎఫ్ఏసి గాజర్ల దేవేందర్, కార్యక్రమ నిర్వాహక అధ్యక్షులు జి.ఎం. ఐ అండ్ పి.ఎం. వేదాద్రి నరసింహారావు, జి.ఎం. బి. డి. వి. రామదాసు, యూనియన్ నాయకులు ఎస్.వి రమణ మూర్తి - ఎఐటియుసి, ఎస్ పీతాంబరరావు -ఐఎన్.టియుసి, ఆర్ కేశవరావు - సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీలతో పాటు ఇతర జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగినులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్--19 కబడ్డీ పోటీలకు అక్కెనపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపిక

**నంగునూరు, అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, చెందిన విద్యార్థిని టి.నిఖిత రాష్ట్ర స్థాయి అండర్--19 కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల, జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ నిఖిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన టి.నిఖితను ప్రిన్సిపాల్ మంద జానయ్య, సీనియర్ అధ్యాపకులు డా. ఎస్. శ్రీనివాస్, ఎ. శ్రీనివాస్, సిహెచ్. రజని, ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ నరేశ్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో నిఖిత మరింత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయి క్రీడాకారిణిగా ఎదగాలని ఆకాంక్షించారు.



## సోయా దిగుబడిపై అధికారుల అంచన




**ముధోల్:03అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని రాంటెక్ గ్రామంలో శనివారం సోయా పంట దిగుబడిపై జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రొద్దుటూరీ గంగారెడ్డి ఆధ్వర్యంలో అంచన వేశారు. ప్రతి ఏటా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పంటలకు బీమా పథకాలకు సంబంధించిన పంట దిగుబడిపై అంచనాలను సేకరించారు. ఈ ప్రక్రియలో భాగంగా ఎంపిక చేసిన గ్రామాల్లో పంట పోత ప్రయోగాలను నిర్వహించి దిగుబడి మేడం జరుగుతుందన్నారు. దీంతో సోయపంట దిగుబడిని పరిశీలించి వివరాలను సేకరించారు. పంటల దిగుబడిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక అధికారి రమ్య, రైతులు పాల్గొన్నారు.

## పొన్నాల గార్డెన్స్‌లో 70వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్

**-19 క్రీడా పోటీలు**







**తెలంగాణ పత్రిక కరీంనగర్ అక్టోబర్ 3**

జగిత్యాల, అక్టోబర్ 3, 2026: జగిత్యాల జిల్లాలోని పొన్నాల గార్డెన్స్‌లో 70వ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాలల ఎస్‌జీఎఫ్ అండర్--19 బాల బాలికలకు కరాటే, బాక్సింగ్, ఫెన్సింగ్, థాంగ్--టా, ఖురాష్, గట్కా, మల్లఖంబ్, కలరి పయట్టు తదితర క్రీడాంశాల్లో టోర్నమెంట్--కం--సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఐ.ఈ.ఓ. జగిత్యాల రమేష్, ఎస్‌జీఎఫ్ అండర్--19 సెక్రటరీ బన్సీలాల్, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో కాసేపు ముచ్చటించారు. క్రీడాకారుల ప్రతిభ, క్రీడా అనుభవాలు, భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకుని, క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వారి చేతుల మీదుగా బాల బాలికల క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అమేచూర్ కరాటే జనరల్ సెక్రటరీ ఆరుముళ్ల పవన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ సంపత్ కుమార్, థాంగ్--టా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వికాస్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ వైస్ ప్రెసిడెంట్ జి. మురళి, సీనియర్ కరాటే ఇన్‌స్ట్రక్టర్ చందు, గంగాధర్, ఆకాష్, అలాగే పీడీలు అశోక్, రాజశేఖర్, అనిల్ కుమార్, శ్రీవిద్య, గౌతమ్, నర్మద, ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్--19 సెక్రటరీ బన్సీలాల్ మాట్లాడుతూ, వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన బాల బాలికల క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బాల బాలికల క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విజేతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరచాలని నిర్వాహకులు సూచించారు. క్రీడా పోటీల్లో బాల బాలికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు మరియు నిర్వాహకులు సమన్వయంతో సహకరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, వారు రాష్ట్రస్థాయిలో కూడా విజయాలు సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు గౌరవం తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యంపై పోలీసులకు ఫిర్యాదు



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 03)

కల్వకుర్తి ఆర్యవైశ్యులను కించపరిచేలా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడారని ఆరోపిస్తూ కల్వకుర్తి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎడ్మ సత్యం తీరును నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపించిన సంఘం నాయకులు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలోని ఏ వర్గాన్నీ కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ప్రజల మనోభావాలను గౌరవించాలని వారు పేర్కొన్నారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంపై ఫిర్యాదు చేశారు. ఆర్యవైశ్యులను కించపరిచేలా చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై విచారణ చేపట్టి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ,తమ సామాజిక వర్గాన్ని అవమానించేలా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఉన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో సుంకిరెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 03)

కడ్తాల్ మండలంలోని గోవిందాయపల్లి తండాలో గోపాల్ రాథోడ్ కుమార్తె రెండవ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆప్యాయంగా ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని గోపాల్ రాథోడ్ కుటుంబ సభ్యులు, స్థానికులు సాదరంగా ఆహ్వానించారు. వేడుకల సందర్భంగా చిన్నారికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్‌లు బాణావత్ తేజీరాం నాయక్, రామచందర్ నాయక్, వార్డు సభ్యుడు సికిందర్, సీనియర్ నాయకులు హర్యా, వీరయ్య, విష్ణు, జలాల్, రమేష్ యాదవ్, విగ్నేష్, హరి, తల్లోజు రఘు, మల్లేష్ నాయక్, భాస్కర్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా




జగిత్యాల,తెలంగాణ పత్రిక, అక్టోబర్ 3:

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఈ నెల 5వ తేదీ సోమవారం ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర నైపుణ్య కేంద్రం, ఉద్యోగ కల్పన విభాగం మరియు ఎస్‌కేఎస్‌ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీలో మహిళా అభ్యర్థులకు అసెంబ్లీ నిర్వాహకుల ఉద్యోగాలకు, ప్రీమియర్ సోలార్ లిమిటెడ్,ఓరియంట్ ఎలక్ట్రికల్స్ సంస్థల్లో పురుష అభ్యర్థులకు గిడ్డంగి నిర్వాహకుల ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.19,288 వేతనంతో పాటు రూ.2,000 వసతి భత్యం, రూ.1,500 హాజరు భత్యం అందజేయనున్నట్లు తెలిపారు.పదో తరగతి, ఇంటర్మీడియట్, సాంకేతికేతర డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాల ప్రతులు, పాస్‌పోర్టు పరిమాణం ఫొటోతో పాటు స్వీయ వివరాల పత్రాన్ని తీసుకుని ఉదయం 10:30 గంటలలోపు కళాశాలకు హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు.

# జిల్లా పండుగల పేరుతో అవినీతి ఆరోపణలను మరిపించే ప్రయత్నం

**– టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

నంగునూరు, అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక):



తనపై వచ్చిన అవినీతి, అక్రమ ఆస్తుల ఆరోపణలను మరిపించేందుకే బీఆర్ఎస్ నాయకులు సిద్ధిపేట జిల్లా ఆవిర్భావ ఉత్సవాలకు తెర లేపారని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల అవినీతిపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న సమయంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకే సిద్ధిపేట జిల్లా ఆవిర్భావ దినోత్స వాలను వారం రోజుల పాటు పండుగలా నిర్వహిం చాలని చెబుతున్నారని ఆరోపించారు. శుక్రవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జిల్లా ఆవిర్భావ వేడుకల పేరుతో రాజకీయ ప్రచారానికి తెర లేపడం కాకుండా, సిద్దిపేట జిల్లా ప్రజలకు గతంలో చేసిన అభివృద్ధి, ఉపాధి కల్పన, ప్రజా సంక్షేమంపై బీఆర్ఎస్ నాయకులు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓట్లతో అధికారాన్ని అనుభవించిన వారు వారి కష్టసుఖాలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. సిద్ధిపేట ప్రాంతంలోని నిరుద్యోగ యువతను ఉద్యమం, పార్టీ కార్యక్రమాలు, రాజకీయ కార్యకలాపాల్లో వినియోగించుకుని వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. జిల్లా పండుగల పేరుతో నిర్వహించే కార్యక్రమాల కంటే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ నాయకులపై వస్తున్న అవినీతి, భూ కబ్జాలు, అక్రమ ఆస్తుల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని యాదగిరి డిమాండ్ చేశారు. సిద్ధిపేట ప్రజలు రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని చెప్పారు. గతంలో జరిగిన పరిణామాలను ప్రజలు మరచిపోరన్నారు. జిల్లా ఆవిర్భావ వేడుకలను నిర్వహించడంలో తప్పులేదని చెప్పారు. వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకుండా జిల్లా అభివృద్ధి, యువతకు ఉపాధి, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చ జరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, బస్వరాజు రాములు, ఐలేని యాదగిరి గౌడ్, గంగుల ఐలయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా లో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 6.0 అక్టోబర్ 2వ తేది నుండి 31వ తేదీ వరకు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 3





కేంద్ర ప్రభుత్వశీ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 కార్యక్రమాన్ని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది. కావున కొత్తగూడెం ఏరియా లో నేడు ఈ కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం వారు మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 6.0 కార్యక్రమాలలో ఉద్యోగులు, అధికారుల ముందు శుభ్రత, పారదర్శకత, సమయ పాలన, సామర్థ్యవంతమైన కార్యనిర్వహణ ముఖ్యమని వివరించారు. కార్యాలయం పరిసరాలను శుభ్రముగా ఉంచడం పని ఫైళ్లను సమయానుకూలంగా నిర్వహించడం, పెండింగ్ పనులను తక్షణమే పరిష్కరించడం, ఉద్యోగి పౌరులకు సౌకర్యవంతమైన, పారదర్శక సేవలు అందించడం ప్రతి ఉద్యోగి స్పెషల్ క్యాంపెయిన్ 6.0 విజయానికి కృషి చేయాలని కోరారు. మనం ప్రతి రోజు ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రం చేసుకోవడం వల్ల ఇంటి వాతావరణం అనుకూలంగా ఉంటుందని, గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ ఏదైతే కలలు కన్నారో భారతదేశం అభివృద్ధి చెందాలని మనం కూడా సంవత్సరానికి 100 గం:లు ప్రతిరోజు 2 రెండు గం:లు శ్రమదానం కోసం సమయం కేటాయించినచో మన తెలంగాణను బంగారు తెలంగాణగా చూడటానికి అవకాశం ఉంటుందని వీధి వీధికి గ్రామ గ్రామానికి స్వచ్ఛ తెలంగాణ మిషన్ ద్వారా స్వచ్ఛ భారత్ మిషన్ కోసం ఉద్యోగులందరూ ప్రమాణం చేశారు.దతదుపరి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒకరు స్పెషల్ క్యాంపెయిన్ 6.0 ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిఏం తో పాటు ఎస్ఓటు జిఎం ఏం గోవిందరావు, గుర్తింపు సంఘం ప్రతినిధి సందేబోయిన శ్రీనివాస్ ప్రాతినిధ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఏజీఎం (ఈ ఎం ) వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి ఇతర విభాగాల అధిపతులు అధికారులు కార్యాలయ సిబ్బంది కాంట్రాక్టు ఉద్యోగులు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు అడిగే నైతిక హక్కు లేదు

**–బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**

చింతలపాలెం, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి):




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం చింతలపాలెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని నరసింహారెడ్డి విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్‌లో విద్యార్థులపై లాఠీచార్జి చేసి కేసులు నమోదు చేసిన ప్రభుత్వం పట్టభద్రులను ఓట్లు అడగడం సరికాదన్నారు. రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 6,700 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వ హయాంలో 21,770 మెగావాట్లకు పెంచినట్లు తెలిపారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న జాబ్ మేళాల్లో రిజిస్ట్రేషన్ల సంఖ్యను ప్రకటిస్తున్నారని, వాస్తవంగా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానికులకు ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియ, ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై పార్టీ నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మధిర సత్యనారాయణ, కెవిఎన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మోర్తాల వెంకటరెడ్డి, సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, వెంకట్ గౌడ్, గుజ్జుల నరసింహారెడ్డి, ప్రభాకర్, షేక్ షబీల్, రియాజ్, ధరావత్ నరసింహ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వారసత్వ రామప్ప శిల్పవైభవానికి విదేశీ ప్రతినిధుల ప్రశంసలు







**-కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం అద్భుతమని కొనియాడిన బృందం.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబరు 03:

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ శిల్పవైభవంపై విదేశీ ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు. కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం, శిల్పుల కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 18 దేశాలకు చెందిన 28 మంది విదేశీ అధికారులు, పాత్రికేయులతో కూడిన బృందం శనివారం ములుగు జిల్లాలోని యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించింది. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని భారత సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమం కింద హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ రెండు వారాల సామర్థ్య వికాస శిక్షణను నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక శిక్షణలో భాగంగా ప్రతినిధుల బృందం అధ్యయన పర్యటన చేపట్టింది. అల్జీరియా, భూటాన్, కాంబోడియా, ఈక్వెడార్, ఫిజీ, ఘనా, లైబీరియా, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, సియెర్రా లియోన్, శ్రీలంక, టోగో, ఉజ్బెకిస్తాన్, వియత్నాం, జాంబియా, జింబాబ్వే దేశాలకు చెందిన అధికారులు, పాత్రికేయులు ఈ బృందంలో ఉన్నారు. రామప్ప దేవాలయ సందర్శన సందర్భంగా ఆలయ విశిష్టత, ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రాధాన్యం, శిల్పుల నైపుణ్యం, నిర్మాణ పద్ధతులను ఆలయ గైడ్ విదేశీ ప్రతినిధులకు వివరించారు. భూకంపాలను తట్టుకునేలా ఇసుక పునాది సాంకేతికతను వినియోగించడం, ఆలయ గోపుర నిర్మాణంలో బరువును తగ్గించేందుకు నీటిపై తేలే తేలికపాటి ఇటుకలను ఉపయోగించడం వంటి కాకతీయుల నిర్మాణ పరిజ్ఞానం బృంద సభ్యులను ఆశ్చర్యానికి గురిచేసింది. నల్లరాతిపై సున్నితమైన నగిషీలతో చెక్కిన నిలువెత్తు శిల్పాలను, నాట్య భంగిమలతో కూడిన శిల్పాలను ఆసక్తిగా తిలకించారు. సూది బెజ్జం దూరేంత సన్నని రంధ్రాలు కలిగిన శిల్పకళను ఆసక్తిగా తిలకించారు. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వెలుగు మారినా గర్భగుడిలోని శివలింగంపై ఒకే విధంగా వెలుగు పడేలా చేసిన కాకతీయుల ఖగోళ, వాస్తు నైపుణ్యాన్ని కొనియాడారు. ప్రతి శిల్పం ఆనాటి శిల్పుల ప్రతిభను, భారతీయ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ఉందని ప్రశంసించారు. కాకతీయుల సాంకేతిక పరిజ్ఞానం, నిర్మాణ శైలి, కళానైపుణ్యం అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పర్యటన సమన్వయ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫిక్, పర్యాటక సమన్వయ అధికారి ధర్మా నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి






**-జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన :**
**-గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ ఐఏఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 03:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం గోవిందరావుపేట మండలం బుస్సాపూర్, తాడ్వాయి మండలం మేడారం, వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామపంచాయతీల పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణ పనులను పరిశీలించి, పురోగతిపై అధికార ులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో నేరుగా మాటాడి, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం సకాలంలో ఖాతాల్లో జమ అవుతోందా అని ఆరా తీశారు. ఆర్థిక సాయం సకాలంలో అందుతోందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణ పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, రెండవ విడతలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బిల్లుల మంజూరు విషయంలో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయకుండా, సకాలంలో వారి ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, హౌసింగ్ పి.డి. కృష్ణ ప్రసాద్, స్థానిక తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ ఏ ఈ లు, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీస్ చట్టాలపై సీ టీమ్ ఆధ్వర్యంలో







**-డిగ్రీ గిరిజన కళాశాల బాలికలకు అవగాహ సదస్సు.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది అక్టోబరు 03:

ఏటూరునాగారం మండల కేంద్రంలోని డిగ్రీ గిరిజన కళాశాల బాలికలకు, కళాశాల ఆవరణలో శనివారం ఏటూరునాగారం పోలీస్ సీ టీమ్ ఆధ్వర్యంలో పోలీస్ చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాపోలీస్ ఏటూరునాగారం సీ టీమ్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సమ్మలాల్,స్వాతి, బాలకృష్ణ మీరాజు,మాట్లాడుతూ విద్యార్థులను, మహిళాలను, భయం బ్రాంతులకు గురి చేసిన, విద్యార్థులను, ర్యాగింగ్ చేసిన, వేంటనే, సీ టీమ్ కు తెలియచేయాలని, వేంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకాన్ రామ్ నాద్ ఆదేశాలమేరకు, ఏటూరునాగారం ఏ ఎస్పీ మనన్ బట్ సూచనల మేరకు, డిగ్రీ గిరిజన కళాశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్టంలో సీ టీమ్ వచ్చిన తరువాత, మహిళా కేసులు, విద్యార్థులపై ర్యాగింగ్ కేసులు చాల తక్కువ అయిన్నాయని, అనేక ప్రాంతాలలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి, చాల మందికి సీ టీమ్ ద్వారా న్యాయం జరిగిందన్నారు. గతంలో కంటే ఇప్పుడు క్రైమ్ రేట్ చాల తక్కువగా ఉందని, సీ టీమ్ ద్వారా భార్య భర్తలకు కౌన్సిలగ్ ఇచ్చి, వారి కుటుంబాలను కలిపామని పేర్కొన్నారు. ఇంకా ఎక్కడ అయినా విద్యార్థులపై, మహిళా పై దురుసు గా ఎవరు అయిన, ప్రవర్తించిన,ర్యాగింగ్ చేసె వ్యక్తులు కనిపించిన వెంటనే సీ టీమ్ కు సమాచారం అందించాలని కోరారు. మీరు పేరు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,లెక్చరర్ లు,సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఎగువ మానేరు నీటి విడుదల కోసం బిజెపి ధర్నా





**-తక్షణమే స్పందించిన అధికారులు నీటి విడుదల**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 3

ఎగువ మానేరు పరివాహక ప్రాంత పంటలకు సాగునీరు విడుదల చేయాలని మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేశ్ రైతుల తో కలిసి సిద్ధిపేట--కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎగువ మానేరు నిండుకుండలా ఉన్నప్పటికీ వరి పంట నిండు పొట్ట దశలో ఉందని, మానేరు కుడి, ఎడమ కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "కలెక్టర్ రావాలి.. నీటిని విడుదల చేయాలి" అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న సీఐ వెంకటేష్, ఎస్సై శ్రీకాంత్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్ రైతులతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు నచ్చజెప్పి హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు.

**తక్షణమే నీటిని విడుదల చేసిన అధికారులు..**

రైతుల ఆందోళనకు అధికారులు వెంటనే స్పందించారు బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాస్తారోకో నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎగువ మానేరు నుంచి కాలువలకు నీటి విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేశారు దీంతో పంటలకు సాగునీరు అందే అవకాశం ఏర్పడటంతో రైతులు మండల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ నీటి విడుదలపై హర్షం వ్యక్తం చేశారు

# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమి

**-కాపాడండి 41/13లో రెండు ఎకరాల ఐదు గంటలు మార్కెట్ విలువ 300 కోట్లు**
**-కానా మేట్ భూములను సర్వే చేయండి.**
**-అధికారులు స్పందించకుంటే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి.**

తెలంగాణ పత్రిక ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 03.

శేరిలింగంపల్లి మండల పరిధి కానమెట్ సర్వేనెంబర్ 41 /13. లో ప్రభుత్వ భూమి రెండు ఎకరాల 5 గుంటలు కబ్జా చేసినా వాళ్లపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసు నమోదు చేయాలి అందులో ఉన్న.. కబ్జాకు ప్రయత్నించిన రేకులు సీకులను.తొలగించి ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసు నిగా ఉండే విధంగా ఎమ్మార్వో తక్షణమే చేయాలని సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ కమిటీ కోరింది..! కామెంట్ ప్రభుత్వ భూములను సర్వే చేసి ఎవరు ఎంత భూమి కబ్జా చేసింద్రు ఎంత భూమి మిగులు ఉంది సమగ్ర విచారణ జరిపి వాటిని కాపాడుటకు హైడ్రా సహకారం తీసుకొని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి కబ్జాకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి. రెండు రోజులలో చేయకపోతే శేర్లింగంపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలతో ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలిపారు.. డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు యాదవ్ శేర్లింగంపల్లి మండల సీపీఐ కార్యదర్శి కే వెంకటస్వామి డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. బి నారాయణ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# డబల్ బెడ్ రూముల మంజూరు కోసం దరఖాస్తు కు ఆహ్వానం ఎంపీడీవో

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 03



ఓదెల గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కొరకు అరులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు దరఖాస్తు సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు దరఖా స్తుదారుడు తీసుకురావలసిన పత్రాలు దరఖాస్దారుడు ఓదెల గ్రామపంచాయతీ పరిధికి చెందిన వారై ఉండాలి సొంత ఇల్లు కానీ ఇంటి స్థలం కానీ లేని నిరుపేదై ఉండాలి మరియు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి దరఖాస్తు జతపరచవలసిన పత్రాలు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ ఓటర్ కార్డు జిరాక్స్ ఆదయ ధ్రువీకరణ పత్రం పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు దరఖాస్తుకు జతపరిచి ఇవ్వాలి ఈ దరఖాస్తులు లబ్ధిదారుడు మాత్రమే స్వయంగా కార్యాలయంకు వచ్చి సమర్పించవలెను గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు అని తెలిపారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

రాష్ట్ర గిరిజన, సాంఘిక, మైనారిటీ సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రితో వారు చర్చించారు. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. భేటీలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# నేటి చిన్నారులకు చదువు రేపటి ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు

**-ఫ్రీ- ప్రైమరీ గది ప్రారంభోత్సవ కార్యక్రమం.**

ఎలిగేడు, అక్టోబర్03, (తెలంగాణ పత్రిక ):-



ఎలిగేడు మండల్ ముప్పి రితోట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫ్రీ ప్రైమరీ గది ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దేవేందర్ రావు, గ్రామ సర్పంచ్ శైలజ వెంకటరామిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సంపత్, ఉపాధ్యాయుడు శ్రీధర్ పాల్గొని ఫ్రీ ప్రైమరీ గదులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నరేంద్ర చారి, దేవేందర్ రావు మాట్లాడుతూ పాఠశాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహ్లాదకరమైన అభ్యాసన వాతావరణ కల్పించడంలో ఎంతో ముఖ్యమని అలాగే పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్య అభివృద్ధిలో తల్లితండ్రులు భాగస్వామ్యులు కావాలని కోరారు. శైలజ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రైమరీ స్థాయి నుంచి పిల్లలకు మంచి విద్య పునాది ఏర్పాడాలని ఆటపాటలతో కూడిన విద్య పిల్లలలో పాఠశాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందని అలాగే గ్రామపంచాయతీ గ్రామ ప్రజల తరఫున అవసరమైన సాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంఈఓ నరేంద్ర చారి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు దేవేందర్ రావు, గ్రామ సర్పంచ్ శైలజా వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్ మారం రాయమల్లు, గ్రామ కార్యదర్శి శిరీష, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సంపత్, శ్రీధర్, వార్డు సభ్యులు, తల్లితండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆపదలో బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ అండ

-మరణించిన వారి కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత



మంగపేట, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.అక్కినేపల్లి మల్లారం గ్రామంలో జక్కా రాజేందర్, దొడ్డా చిన్న నర్సయ్య కుటుంబాలకు రూ.5 వేల చొప్పున, కొత్తమల్లూరు గ్రామంలో బట్ట నిర్మల కుటుంబానికి రూ.5 వేలు, తిమ్మంపేటలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోదుగు బాబు భార్య మోదుగు శ్రీలత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.అలాగే కమలాపురం గ్రామంలో మండల నాయకులు కోడెం సత్యనారాయణ అన్న కోడెం సమ్మయ్య దినకర్మలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాటి కృష్ణ, కుర్బన్ అలీ, పప్పు వెంకటరెడ్డి, చిట్టిమల్ల సమ్మయ్య, మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాదబోయిన నరేందర్, డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణరావు, మండల నాయకులు యాలవర్తి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఫిరోజ్, అక్కినేపల్లి మల్లారం గ్రామ అధ్యక్షుడు రూప భద్రయ్య, కొత్తమల్లూరు అధ్యక్షుడు మునిగేలా సాంబులు, నర్సింహులు, దంతనపల్లి నరేందర్, సాంబశివరావు, సామాజిక మాధ్యమాల విభాగం ప్రతినిధి మునిగేలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మాదకద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలు
## మైనర్లకు వాహనం ఇవ్వకూడదు

-ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు




కామారెడ్డి, అక్టోబర్ 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కేంద్రంలోని సబ్దల్ పూర్ గ్రామంలోని సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు. ( ఎన్ డి పి ఎస్ ) (మాదకద్రవ్యాల వినియోగం) గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై రాజు, గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

-టీపీటీఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం

కామారెడ్డి ,అక్టోబర్ 3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న స్కావెంజర్లకు వేతనాలు చెల్లించకపోవడం పట్ల టిపిటిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో స్కావెంజర్లు ప్రతిరోజూ కీలకంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారికి నెలల తరబడి జీతాలు అందకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఇకపై ప్రతి నెలా వేతనాలు సకాలంలో చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించి వారికి న్యాయం చేయాలని టిపిటిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ తరఫున చింతల లింగం,ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి. కామారెడ్డి జిల్లా శాఖ కోరారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం





-కెవిపిఎస్ లక్ష్యం అసమానతల అంతం.....

-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డోనక దర్గయ్య,

-వ్యా.కా.స రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండీ యాకుబ్

-కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ

పాలకుర్తి/తొర్రూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య

సమాజంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డోనక దర్గయ్య వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.డి యాకుబ్ అన్నారు. శనివారం రోజు తొర్రూర్ మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు డొనక దర్గయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎండి యాకోబ్, డొనక దర్గయ్య లు ఈ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ, కుల వివక్షత అంటరానితనం అవమానాలు సామాజిక బహిష్కరణలు దళితుల జీవితాలను శతాబ్దాలుగా వెంటాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న కులం పేరుతో మనిషిని మనిషిగా చూడకుండా అవమానిస్తూనా పరిస్థితులు ఇప్పటికీ కొనసాగుతూ ఉండడం సమాజాన్ని ప్రశ్నిస్తుందనీ వారు అన్నారు. పల్లెల్లో ప్రత్యక్షంగా పట్టణాల్లో పరోక్షంగా వివక్ష రూపాలు మారుతున్న దానిని మూలం మాత్రం మారడం లేదు. ఈ వాస్తవాన్ని గుర్తించి కుల వివక్షత కు వ్యతిరేకంగా విశాల ప్రజా ఐక్యతను నిర్మించేందుకు ఏర్పడిన సంగం కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం అని వారు హితావు పలికారు. కెవిపిఎస్ 28 ఏళ్ల పోరాట ప్రస్తావని పూర్తి చేసుకొని నేడు 29వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది. 1998 అక్టోబర్ 02 న ఆత్మగౌరవ, సమానత్వం, కుల నిర్మూలన లక్షలతో కెవిపిఎస్ ఆవిర్భవించింది. అట్టడుగు వర్గాల సమస్యలను కేవలం ఒక కులానికి పరిమితం చేయకుండా కుల ఆధిపత్య అంటరానితనం ఎక్కడ ఏ రూపంలో ఉన్న దానికి వ్యతిరేకంగా పోరాడడం సంఘం ప్రత్యేకత గా నిలిచిందని వారు అన్నారు. కుల వివక్ష నిర్మూలన కోరుకునే ప్రతి ఒక్కరిని ఏ రాజకీయ భావజాలానికి చెందిన వారైనా ఉద్యమంలో భాగస్వాములు కావాలని వారు అన్నారు. సామాజిక చైతన్యం కేవీపీఎస్ ఉద్యమం కేవలం ధర్నాలు, ఆందోళనకే పరిమితం కాలేదు. పూలే అంబేద్కర్ జయంతులా, వర్ధంతులా సందర్భంగా సామాజిక చైతన్య యాత్రలు, జన జాతరలు, సదస్సులు, సెమినర్లు, చర్చ వేదికలు నిర్వహిస్తూ సామాజిక, సంస్కృతి నిర్మించేందుకు ప్రయత్నించింది. 2007లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సామాజిక చైతన్యం సైకిల్ యాత్ర ఇందుకు ఉదాహరణ బిజెపి అధికారం లోకి వచ్చినప్పటి నుండి దేశవ్యాప్తంగా దళితుల మీద దాడులు, దౌర్జన్యాలు, సాంఘిక బహిష్కరణలకు గురవుతున్నారు. రాజ్యాంగం రక్షణ కోసం అందరూ ఐక్యంగా కలిసి ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిమ్మిడి రవి, గడల చంద్రశేఖర్,ఎండి షమీనా, శ్రీలత, దస్తరిభాగ్య, ఈదురు మంజుల, శాంతమ్మ, కళావతి, రాధా ,చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# రాంపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

-వివిధ పరీక్షలు నిర్వహించి మందుల అందజేత

నంగునూరు, అక్టోబరు 3(తెలంగాణ పత్రిక):





సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామ వాస్తవ్యులు, శ్రీ చక్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిద్ధిపేట చైర్మన్ నారోజు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన గ్రామ ప్రజలకు వైద్య నిపుణులు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు. ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ నారోజు అక్షయ్ కుమార్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ నారోజు ప్రియాంక, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ సృజన్ కుమార్, డాక్టర్ శివసంతోష్ బాబు, దంత వైద్య నిపుణులు డాక్టర్ సంధ్యారాణి ప్రజలకు వివిధ ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్యం అందించారు. శిబిరంలో జ్వరం, జలుబు, దగ్గు, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, ఒంటి నొప్పులు, వాంతులు, విరేచనాలు, స్త్రీ సంబంధిత సమస్యలు, దంత సమస్యలు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించారు. అవసరమైన వారికి అనువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాంపల్లి వెంకటేష్, ఎనగందుల భాగ్య లత, ఎనగందుల నర్సవ్వ, మోటం లక్ష్మి, నాయకులు నారాయణ మూర్తి, మురళి, శ్రీనివాస్ గౌడ్, బొల్లు తిరుపతి యాదవ్తో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గండుగులపల్లిలో అభివృద్ధికి కొత్త ఊపిరి





-ప్రత్యేక గ్రామసభలో ప్రజా సమస్యలపై చర్చ

-అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-పాఠశాలలో నూతన వంటశాల, భోజనశాల ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 3

దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై అధికారులు, ప్రజలతో చర్చించారు. అనంతరం అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పంపిణీ చేశారు. ప్రత్యేక గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు. రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సరుకులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందనున్నాయని తెలిపారు. విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటశాల, భోజనశాల నిర్మాణ పనులు పూర్తికావడంతో వాటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, సౌకర్యవంతమైన భోజన వసతి కల్పించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేగోడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

-విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన అనుమకొండ స్వాతి శ్రీనివాస్ దంపతులు.

ంగోడు, తెలంగాణ పత్రిక అక్టోబర్ 3:



మండల కేంద్రమైన రేగోడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకునే 150 మంది విద్యార్థులకు శనివారం స్టీల్ ప్లేట్లు స్టీల్ గ్లాసులను అనుమకొండ స్వాతి శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు పంపిణీ చేశారు, మంచి మనసుతో విద్యార్థులకు స్టీలు గ్లాసులు స్టీలు ప్లేట్లను పంపిణీ చేసిన వారికి పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురునాథ్, పిఆర్టియు మండల అధ్యక్షులు అంజిబాబు, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎమ్మార్సీ కార్యాలయశీ కంప్యూటర్ ఆపరేటర్ సిద్ధప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిమ్మాయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం వేడుకలు





**నంగునూరు, అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ హరిత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతిరోజూ అందుబాటులో ఉన్న ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవాలని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని వివరించారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, చిన్నారుల పోషణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ చేర్యాల రాజు, కలకుంట్ల యాదగిరి, సూపర్‌వైజర్ రజిత, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, పాఠశాల హెచ్ఎం, ఆరోగ్య సిబ్బంది, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు భాగ్య, భాగ్యలక్ష్మి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలి

-ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -03, తెలంగాణ పత్రిక**

భూ భారతి, భూముల రీ సర్వే, ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై జిల్లాలోని తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష.భూ భారతి కింద భూముల రీ సర్వే కచ్చితత్వంతో చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూ భారతి, భూముల రీ సర్వే, ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లాలోని ఆయా మండలాల తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో భూ భారతి కింద భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సర్వేపై రైతులకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. భూముల వివరాలను పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని 18 రోవర్ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. భూముల రీ సర్వేకు కావాల్సిన లైసెన్స్ సర్వేయర్లను నియమించాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దు, ప్రభుత్వ భూముల సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఏఎస్డీడీ జాబితాను తనిఖీ చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు.అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవో లు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి సర్వే అధికారులు తదితరులు ఉన్నారు.

# వరస చోరీలతో రైతుల్లో కలవరం





**తెలంగాణ పత్రిక (ఓదెల అక్టోబర్ 03)**

ఓదెల: మండలంలోని కొమిర. డి 86 కెనాల్ వెంటపరిసరాల్లో గుర్తుతెలియని దుండగులు శుక్రవారం రాత్రి మూడు వ్యవసాయ విద్యుత్ మోటార్లను చోరీ చేయడంతో రైతుల్లో కలవరం నెలకొంది. ఇదే గ్రామానికి చెందిన మంచినీటి బావి ట్రాన్స్ఫార్మర్ ఎత్తుకు వెళ్ళిన సంగతి మరవక ముందే ఇలాంటి సంఘటన జరగడం గ్రామంలో కలకలం రేగింది కెనాల్ వెంట పొలాలకు నీటిని అందించేందుకు ఏర్పాటు చేసుకున్న మోటార్లను రాత్రి సమయంలో చిన్న కొమిర గ్రామానికి చెందిన కాసర్ల రాజి రెడ్డి. సదువు శ్రీనివాస్ రెడ్డి . పెద్ద కొమిర .గ్రామానికి చెందిన కేశిరెడ్డి లక్ష్మారెడ్డి లకు చెందిన మూడు మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. ఉదయం పూట పొలానికి నీరు పెట్టేందుకు వచ్చిన రైతులకు ఓటర్లు కనిపించకపోవడంతో కొంత ఆవేదన చెందారు మోటార్లు చోరీ కావడంతో పంటలకు సాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ ఇలాంటి చోరీలు చోటుచేసుకున్నాయని, కెనాల్ పరిసరాల్లో రాత్రివేళ నిఘా లేకపోవడంతో దుండగులు రెచ్చిపోతున్నారని వారు పేర్కొన్నారు. వ్యవసాయ మోటార్ల చోరీపై పోలీసులు దృష్టి సారించి, దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కెనాల్ పరిసరాల్లో రాత్రివేళ పోలీసుల గస్తీ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్నికల సంఘం నిర్ణయాలపై సోమవారం బైక్ ర్యాలీ

-కాంగ్రెస్,సీపీఎం నేతల నిర్ణయం



**పాలకుర్తి,అక్టోబర్ 03(తెలంగాణ పత్రిక):** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ అని, కోట్లాది మంది ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం నిర్ణయాలపై అనుమానాలు తలెత్తడం ఆందోళనకరమని పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల పార్టీ శాఖ అధ్యక్షుడు మాచర్ల సారయ్య సంఘీభావం తెలిపారు. సీఈసీ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టాలని మండల శాఖ నిర్ణయించింది. కార్యక్రమానికి కాంగ్రెస్ సీపీఎం నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షుడు గిరగాని కుమార్ మాజీ దేవస్థానం చైర్మన్ కృష్ణమూర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు కమ్మగాని నాగయ్య ఐలేశ్ వెంకన్న మాదాస్ హరీష్ రవి సోమసత్యం ఏదునూరి మాదర్ చిట్యాల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌కు పౌర సన్మానం



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 3:** వృద్ధుల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సేవా అవార్డు లభించిన సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టాస్క సమావేశ మందిరంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పౌర సన్మానం నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, సంఘ ప్రతినిధులను సన్మానించారు. 2017 నుంచి నిరాధరణకు గురైన వృద్ధులకు న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందిస్తూ ఇప్పటివరకు 649 మంది వృద్ధులకు పోషణ ఖర్చులు అందేలా కృషి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవలు ఆదర్శప్రాయమని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా టాస్క్ నేత ఎం.డి. యాకుబ్ 71వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మానాల కిషన్, పాపన్న, పి. అశోక్ రావు, ఎం.డి. వకీల్, జీ.ఆర్. దేశాయ్, పి. హన్మంత్ రెడ్డి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటి స్లాబ్ నిర్మాణం కోసం సిమెంటు స్టీలు అందజేత

**కల్వకుర్తి ప్రతినిధి అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక**



ఆమనగల్ మున్సిపాలిటీలో 13వ వార్డులో మారేపల్లి శాంతమ్మకి రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ నిర్మాణం కోసం సిమెంటు స్టీలు ఇప్పించడం జరిగింది . ఈ సంద ర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల్ వెంకటేష్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిల్ 13వ వార్డు కౌన్సిలర్ అనూష శ్రీశైలం 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

-ప్రతి విద్యార్థి మంచిగా చదవాలి
-ఆటలు ఆడాలి..అన్ని రంగాల్లో రాణించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
-ఆహార పదార్థాలు, కూరగాయలు, విద్యాలయం ఆవరణ పరిశీలన

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -03, తెలంగాణ పత్రిక.**





ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతి బాపూలే విద్యాలయాన్ని శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ రూమ్ లో బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. ఈ రోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించారా అని ఆరా తీశారు. నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మటన్, ప్రతి రోజూ గుడ్డు ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని.. దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశానికి చాలా మంది పోటీ పడతారని, మంచి అవకాశం వచ్చిందని, వినియోగించు కోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, దీనిని పరిశీలించేందుకు ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ కోసం ఒక మండల స్థాయి అధికారులను కేటాయించామని వివరించారు. వారు విద్యాలయం తనిఖీ చేసి.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దీంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.తరగతి గదులు, వసతి గదులు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. విద్యార్థులు రోజూ ఆటలు ఆడాలని.. సంగీతం, డ్యాన్స్ నచ్చిన విభాగంలో ఉండాలని సూచించారు.మంచిగా చదివి తమ ప్రాంత విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని ఆకాక్షించారు. విద్యార్థులు వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.

## నా పోటీ హుజూర్‌నగర్ నుంచే..
# వదంతులు నమ్మొద్దు



తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. వచ్చే ఎన్నికల్లో తాను హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. డీలిమిటేషన్ తర్వాత తుంగతుర్తికి మారవచ్చంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి... తన నియోజకవర్గం మార్పుపై వస్తున్న వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తన స్వగ్రామం తాటిపాములలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అంతమాత్రాన అక్కడి నుంచి పోటీ చేస్తాననడం అవాస్తవమని తెలిపారు.

ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కూడా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణలో డిజైన్‌కు సంబంధించిన లోపాలుంటే, ఆ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే, నిర్మాణ ఏజెన్సీల పరిధిలోకి వచ్చే సమస్యలు ఏవైనా ఉంటే, వాటిని ఆయా సంస్థలే సొంత ఖర్చుతో సరిచేయాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

## వరంగల్ ఎయిర్‌పోర్టు పనుల్లో ముందడుగు..
# బౌండరీ వాల్‌కు టెండర్ ఖరారు

వరంగల్ (మామనూరు) ఎయిర్‌పోర్టు అభివృద్ధి పనుల్లో కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి దశ పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థను ఖరారు చేసింది. ఎయిర్‌పోర్టుకు కొత్తగా సేకరించిన భూమికి రక్షణ గోడ (బౌండరీ వాల్) నిర్మించే పనులను హైదరాబాద్‌కు చెందిన సైదాక్స్ ఇంజనీర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ దక్కించుకుంది. ఈ కాంట్రాక్టును సెప్టెంబర్ 29న ఖరారు చేశారు. ఈ పనుల కోసం ఏఏఐ రూ.21.39 కోట్లను అంచనా వ్యయంగా నిర్ణయించగా, సైదాక్స్ సంస్థ కేవలం రూ.13.28 కోట్లకే పనులు పూర్తి చేస్తామని బిడ్ దాఖలు చేసింది. ఇది అంచనా వ్యయం కంటే 37.89 శాతం తక్కువ. దీనివల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.8.10 కోట్లు ఆదా కానుంది. కాంట్రాక్టు ప్రకారం, కొత్తగా సేకరించిన 283 ఎకరాల భూమి చుట్టూ ప్రీకాస్ట్ బౌండరీ వాల్ నిర్మించడంతో పాటు, పాత ప్రహరీ ఎత్తును కూడా పెంచనున్నారు. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్) నిబంధనలకు అనుగుణంగా ఈ పనులు జరుగుతాయి. అక్టోబర్ 9న పనులు ప్రారంభించి, 15 నెలల్లోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒప్పందం ప్రకారం, అక్టోబర్ 14లోపు సైదాక్స్ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్టులోని ఏఏఐ కార్యాలయంలో అధికారిక ఒప్పందంపై సంతకాలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం రూ.285 కోట్లతో భూసేకరణ పూర్తి చేసి ఏఏఐకి అప్పగించిన విషయం తెలిసిందే. ప్రహరీ పనుల తర్వాత టెర్మినల్ బిల్డింగ్, ఏటీసీ టవర్ వంటి ఇతర ముఖ్యమైన నిర్మాణాలకు కూడా టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. 2028 జూన్ నాటికి ఎయిర్‌పోర్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# భారతదేశ రాజకీయ చరిత్రలోనే అజేయ శక్తి
# కేసీఆర్ సాధించిన 14 విజయాల చారిత్రాత్మక రికార్డు

**-ఒక రాష్ట్ర ఆకాంక్ష కోసం పోరాడి సాధించిన ఏకైక ప్రజానేత అపూర్వ ప్రస్థానం**

తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ రికార్డులను తిరగరాసిన అరుదైన ప్రజా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు. స్వతంత్ర భారత దేశంలో ఒక ఉద్యమాన్ని నిర్మించి, స్వరాష్ట్రాన్ని సాధించి, ముఖ్యమంత్రిగా పీఠాన్ని అధిరోహించిన నేతల్లో 14 ప్రత్యక్ష ఎన్నికల్లో జయకేతనం ఎగరేసిన నాయకుడు మరొకరు లేరంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. శాసనసభకు 9 సార్లు ఎమ్మెల్యేగా, పార్లమెంట్‌కు 5 సార్లు ఎంపీగా విజయం సాధించి మొత్తం 14 ఎన్నికల గెలుపుల మైలురాయిని చేరుకోవడమనేది జాతీయ రాజకీయ చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం. ఒక ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన కేసీఆర్ ఉద్యమ పటిమ, ప్రజాదరణ ముందు ప్రత్యర్థులు ఎప్పుడూ నిలబడలేకపోయారు. భారతదేశ వ్యాప్తంగా అత్యధిక సార్లు గెలిచిన నాయకులు కూడా ఒకే చట్టసభకు పరిమితమైన సందర్భాలు ఉన్నాయి. కానీ శాసనసభలోనూ, పార్లమెంట్‌లోనూ ప్రతిపాదించిన ప్రతి ఎన్నికలోనూ గెలుపొందుతూ ప్రజల చెరగని విశ్వాసాన్ని సంపాదించుకున్న అరుదైన ఘనత ఒక్క కేసీఆర్‌కే సాధ్యమైంది.

**దేశంలోని ఇతర దిగ్గజ రాజకీయ నాయకుల ఎన్నికల విజయాల రికార్డులు:**



కేసీఆర్ (తెలంగాణ): 9 సార్లు ఎమ్మెల్యేగా మరియు 5 సార్లు ఎంపీగా మొత్తం 14 విజయాలతో అగ్రస్థానంలో నిలిచారు.

గణపత్‌రావ్ దేశ్‌ముఖ్ (మహారాష్ట్ర): మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో 11 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ఇంద్రజిత్ గుప్తా (పశ్చిమ బెంగాల్): పార్లమెంట్ చరిత్రలో అత్యధికంగా 11 సార్లు లోక్‌సభ ఎంపీగా విజయం సాధించారు.

జ్యోతి బసు (పశ్చిమ బెంగాల్): వరుసగా 11 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పాలించారు.

అటల్ బిహారీ వాజ్‌పేయి: 10 సార్లు లోక్‌సభకు, 2 సార్లు రాజ్యసభకు ఎంపికయ్యారు.

వైఎస్ రాజశేఖర రెడ్డి (ఆంధ్రప్రదేశ్): 6 సార్లు ఎమ్మెల్యేగా, 4 సార్లు ఎంపీగా మొత్తం 10 సార్లు విజయం సాధించారు.

కేసీఆర్ చారిత్రాత్మక 14 విజయాల ప్రస్థానం:

1985 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం
1989 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం
1994 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం
1999 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం
2001 సిద్దిపేట ఎమ్మెల్యే ఉపఎన్నిక విజయం
2004 సిద్దిపేట ఎమ్మెల్యే విజయం
2004 కరీంనగర్ ఎంపీ విజయం
2006 కరీంనగర్ ఎంపీ ఉపఎన్నిక విజయం
2008 కరీంనగర్ ఎంపీ ఉపఎన్నిక విజయం
2009 మహబూబ్‌నగర్ ఎంపీ విజయం
2014 మెదక్ ఎంపీ విజయం
2014 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం
2018 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం
2023 గజ్వేల్ ఎమ్మెల్యే విజయం

తెలంగాణ అస్తిత్వాన్ని, సంస్కృతిని పునరుద్ధరిస్తూ, ప్రజాక్షేమానికి సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కేసీఆర్ ప్రజాదరణ, వ్యూహచతురత భారత రాజ్యాంగ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# సిరిసిల్లపై సీఎం ఫోకస్.. ఎమ్మెల్సీ పద్మశాలికే.?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ స్పెషల్ స్టోరీ

రాష్ట్ర రాజకీయాల్లో ఇప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లా పేరు తీవ్రంగా మారుమోగుతోంది. త్వరలోనే భర్తీ కానున్న ఎమ్మెల్సీ స్థానాల వ్యవహారం కాంగ్రెస్ శ్రేణుల్లో విపరీతమైన ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా సిరిసిల్ల నియోజకవర్గం వేదికగా గతంలో జరిగిన భారీ బహిరంగ సభలో, చేనేత కార్మికుల ప్రాబల్యం ఉన్న ఈ ప్రాంతానికి సముచిత న్యాయం చేస్తామని, పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నేతకే ఎమ్మెల్సీ పదవి కట్టబెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీంతో అధిష్టానం చూపు సిరిసిల్ల వైపే ఉందనే వార్తలు గాంధీ భవన్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి.

**గాంధీ భవన్‌లో జోరందుకున్న రాయబారాలు**

ఎమ్మెల్సీ రేసులో సీనియర్ నాయకులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పద్మశాలి వర్గ సీనియర్ నేతలు, కాంగ్రెస్ డీసీసీ నాయకులు అధిష్టానం వద్ద తమ దరఖాస్తులను సిద్ధం చేసుకొని, ఢిల్లీ మరియు హైదరాబాద్ స్థాయిలో విస్తృత రాయబారాలు నడుపుతున్నారు. గత ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పడ్డ కష్టం, నేతన్నల సంక్షేమం కోసం చేపట్టిన ఉద్యమాలు, సామాజిక వర్గ బలం వంటి అంశాలను అధినాయకత్వానికి వివరించే పనిలో నేతలు నిమగ్నమయ్యారు. స్థానిక నేతకే పదవి ఇస్తేనే రాబోయే రోజుల్లో సిరిసిల్లలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానిక కేడర్ స్పష్టం చేస్తోంది.



**సామాజిక సమీకరణాలు మరియు సిరిసిల్ల ప్రాధాన్యత**

తెలంగాణలో చేనేత రంగానికి గుండెకాయ లాంటి సిరిసిల్ల ప్రాంతంలో పద్మశాలి సామాజిక వర్గం జనాభా అత్యధికంగా ఉంటుంది. రాజకీయంగా సుదీర్ఘకాలంగా ఈ వర్గానికి లభించాల్సిన ప్రాతినిధ్యం లభించలేదనే అభిప్రాయం ఉంది. సీఎం ఇచ్చిన హామీ నెరవేరితే, సిరిసిల్లతో పాటు ఉత్తర తెలంగాణలోని నేతన్నలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల మరింత నమ్మకం పెరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నల్గొండ వంటి ఇతర జిల్లాల నుండి కూడా ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ, సీఎం హామీ నిలబెట్టుకోవాలంటే సిరిసిల్ల నేతకే మొదటి ప్రాధాన్యత దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

**అధిష్టానం నిర్ణయంపైనే సర్వత్రా ఆసక్తి**

కూలంకషంగా సామాజిక లెక్కలు, ప్రాంతీయ సమీకరణాలు సరిచూస్తున్న కాంగ్రెస్ అధిష్టానం ఏ క్షణంలోనైనా గుడ్ న్యూస్ చెప్పే అవకాశం ఉంది. సిరిసిల్ల నేతన్నల నిరీక్షణకు తెరదించుతూ, పద్మశాలి వర్గానికి చెందిన ఆ లక్కీ లీడర్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఖరారు చేస్తారా లేదా అనేది త్వరలోనే స్పష్టం కానుంది.

# మమతా బెనర్జీకి మరో షాక్ రెండు పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులను కోల్పోయిన టీఎంసీ

మమత నేతృత్వంలోని టీఎంసీకి వరుస ఎదురు దెబ్బలు- రెండు కీలక పార్లమెంటరీ కమిటీల ఛైర్మన్ పదవులకు దూరమైన తృణమూల్- వారి స్థానంలో బీజేపీ, తృణమూ ల్ తిరుగుబాటు ఎంపీకి బాధ్యతలు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీకి వరుస షాక్‌లు తగులు తున్నాయి. పార్టీలో చీలిక, అగ్రనేతలపై దాడులు, అలాగే కీలక నేతల రాజీనామాలతో సతమతమవు తున్న తృణమూల్‌కు తాజా గా మరో ఎదురుదెబ్బ తగిలింది. రెండు కీలక పార్లమెం టరీ కమిటీల ఛైర్మన్ పదవులను తృణమూల్ కాంగ్రెస్ కోల్పోయింది. రాజ్య సభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శనివారం నాడు వివిధ శాఖల కు సంబంధించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలను పున ర్వ్యవస్థీకరిం చడంతో ఈ ఎదురుదెబ్బ మమతా పార్టీకి తగిలింది వాణిజ్య వ్యవహారాల పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీకి చెందిన డోలా సేన్ స్థానంలో బీజేపీ నేత సుధాన్షు త్రివేది నియమితులయ్యారు. అలాగే రసాయ నాలు, ఎరువుల కమిటీ ఛైర్మన్‌గా టీఎంసీలోని అసమ్మ తి వర్గానికి చెందిన కకోలి ఘోష్ దస్తీదార్ ఎంపిక య్యారు. టీఎంసీ నేత కీర్తి ఆజాద్ స్థానంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. పరిశ్రమల కమిటీకి తిరుచి శివ (డీఎంకే), ఆహారం, వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ కమిటీకి కె. కనిమొళి (డీఎంకే) మరో సారి ఛైర్మ న్లుగా నియమితులయ్యారు. బీజేపీ మిత్రప క్షాలైన జేడీ యూ, శివసేన, తెదేపాలకు చెందిన నాయకులు కూడా వివిధ పార్లమెంటరీ కమిటీల అధిప తులుగా కొనసాగు తున్నారు.

**కమిటీలకు ఛైర్మన్లుగా కాంగ్రెస్ సీనియర్ నేతలు**

కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా, మరో అగ్రనాయకుడు చరణ్‌జిత్ సింగ్ చన్నీ వ్యవసాయ కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతు న్నారు. విద్య, మహిళలు, పిల్లలు, యువజన వ్యవహా రాల కమిటీకి హస్తం పార్టీ నాయకుడు ముకుల్ వాస్నిక్, అలాగే ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కమిటీకి సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ వర్మ ఛైర్మన్లుగా ఉన్నారు. రక్షణ శాఖ కమిటీకి బీజేపీకి చెందిన రాధా మోహన్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు. రవాణా, టూరిజం, సాంస్కృతిక కమిటీ ఛైర్మన్‌గా జేడీయూకి చెందిన సంజయ్ కుమార్ ఝా తిరిగి నియమితుల య్యారు. ఇంధన శాఖ కమిటీ అధిపతిగా శివసేనకు చెందిన శ్రీరంగ బర్నే కొనసాగుతున్నారు. ప్రజా ఫిర్యా దులు, న్యాయం, చట్టం కమిటీ ఛైర్మన్‌గా కమలం పార్టీ నాయకుడు సుజీత్ కుమార్ నియమితులయ్యారు. గతంలో ఈ కమిటీ ఛైర్మన్‌గా బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ ఉండేవారు. బొగ్గు, గనులు, ఉక్కు శాఖ కమిటీ అధిప తిగా మాజీ కేంద్ర మంత్రి అను రాగ్ ఠాకూర్ తిరిగి నియమితులయ్యారు. జలవనరుల కమిటీ ఛైర్మన్‌గా బీజేపీకి చెందిన రాజీవ్ ప్రతాప్ రూడీ కొనసాగుతు న్నారు. కమలం పార్టీ నేత భర్తృహరి మహతా బ్ ఆర్థిక వ్యవహారాల కమిటీకి అధిపతిగా కొనసాగుతు ండగా, అదే పార్టీకి చెందిన రాధా మోహన్ దాస్ అగర్వా ల్‌ను హోం వ్యవహారాల కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతు న్నారు. బీజేపీ సీనియర్ నేత నిశికాంత్ దూబేకు సమాచా ర ప్రసార, సాంకేతికత కమిటీ అధిపతిగా మరోసారి అవ కాశం దక్కింది. మేధా విశ్రామ్ కులకర్ణిని సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల కమిటీ ఛైర్‌పర్సన్‌గా మరోసారి అవకాశం కల్పించారు. రైల్వే కమిటీ ఛైర్‌పర్సన్‌గా సీఎం రమేశ్ స్థానంలో బీజేపీకి చెందిన సుధీర్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. గ్రామీణాభి వృద్ధి, పంచాయతీ రాజ్ కమిటీ అధిపతిగా కాంగ్రెస్‌కు చెందిన సప్తగిరి శంకర్ ఉలక తిరిగి నియమితులయ్యారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పంట పొలాల వద్ద విద్యుత్ తీగలు అమర్చవద్దు

**-అడవి జంతువుల వేటకు ప్రమాదకర పద్ధతులు ఉపయోగిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు**
**-సీఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 03

పంట పొలాల వద్ద అడవి జంతువుల నుంచి పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ తీగలు అమర్చవద్దని సీఐ ఓదెల వెంకటేష్ రైతులకు సూచించారు. శనివారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవి జంతువులను వేటాడేందుకు నాటు బాంబులు, విద్యుత్ తీగలు, గుంతలు వంటి ప్రమాదకర పద్ధతులను ఉపయోగించరాదని హెచ్చరించారు. ఇలాంటి చర్యల వల్ల వన్యప్రాణులతో పాటు అమాయక రైతులు, ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రమాదకర పద్ధతులకు పాల్పడితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవల పంట పొలాల వద్ద అమర్చిన విద్యుత్ తీగల కారణంగా కౌలు రైతు దంపతులు మృతి చెందిన ఘటనను దృష్టిలో



ఉంచుకుని ఈ హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులు, వేటగాళ్లు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పంట పొలాల వద్ద ఎవరైనా విద్యుత్ తీగలు అమర్చినట్లయితే తమకు సమాచారం అందించాలని సీఐ వెంకటేష్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు ఈ సమావేశంలో సీఐ ఎస్సైల తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్టీలు, అధిక రాబడుల పేరుతో రూ.6.24 కోట్ల వసూళ్లు



**-ప్రభుత్వ ఉపాధ్యాయుడు, భార్య అరెస్ట్**

సూర్యాపేట, అక్టోబర్ 3, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ :

చిట్టీలు, డెయిలీ కలెక్షన్లు, అధిక రాబడుల పేరుతో ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసానికి పాల్పడిన కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, అతని భార్యను చివ్వెంల పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రసన్న కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. చివ్వెంల మండలం యెనగండి తండాకు చెందిన బానోత్ రాజు (44), ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తన భార్య బానోతు అనూష (33) సహకారంతో 2015 నుంచి డెయిలీ కలెక్షన్లు, చిట్టీల వ్యాపారం నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. అధిక రాబడులు, నెలవారీ చెల్లింపులు ఇస్తామని నమ్మించి ప్రజలు, తోటి ఉద్యోగులు, పరిచయస్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు సేకరించినట్లు పోలీసులు తెలిపారు. భూములు కొనుగోలు చేస్తున్నామని చెప్పి పలువురి నుంచి నగదు తీసుకున్నట్లు, చిట్టీల గడువు పూర్తయినప్పటికీ డబ్బులు తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. సేకరించిన మొత్తంలో కొంత భాగాన్ని వ్యక్తిగత అవసరాలు, ఆస్తుల కొనుగోలుకు వినియోగించినట్లు, మిగిలిన మొత్తాన్ని సుమారు 500--600 మందికి రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు నెలకు 10 శాతం వరకు అధిక వడ్డీకి అప్పుగా ఇచ్చినట్లు గుర్తించినట్లు డీఎస్పీ తెలిపారు.

**ఆర్థిక వివరాలు**

- బాధితుల నుంచి సేకరించిన మొత్తం: రూ.6,24,50,000
- ఇప్పటివరకు తిరిగి చెల్లించిన మొత్తం: రూ.3,18,54,000
- ఇంకా చెల్లించాల్సిన బకాయిలు: రూ.3,05,96,000

నిందితుల నుంచి స్వీకరించిన మొత్తాలు, తిరిగి చెల్లింపులు, ప్రామిసరీ నోట్లు, చెక్కులు, బాండ్లు, భూముల లావాదేవీలకు సంబంధించిన అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

**అరెస్టయిన నిందితులు**

1. బానోత్ రాజు (44) -- ప్రభుత్వ ఉపాధ్యాయుడు
2. బానోతు అనూష (33) -- గృహిణి

ఇద్దరినీ అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతర బాధితులు పోలీసులను సంప్రదించాలి బానోత్ రాజు, బానోతు అనూష చేతిలో మోసపోయిన ఇతర బాధితులు ఎవరైనా ఉంటే, తమ వద్ద ఉన్న ఆధారాలతో వెంటనే చివ్వెంల పోలీసులను సంప్రదించాలని పోలీసులు సూచించారు. అధిక రాబడులు, చిట్టీలు, పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరించారు. కేసు దర్యాప్తులో కీలకంగా పనిచేసిన సూర్యాపేట రూరల్ సీఐ జి. రాజశేఖర్, ఎస్ఐలు వి. మహేశ్వర్, వెంకన్నతో పాటు సిబ్బంది జనార్దన్ రెడ్డి, వెంకటేష్‌లను అధికారులు అభినందించారు.

# అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదయ్యేలా చూడాలి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును పెద్ద ఎత్తున చేపట్టాలి-మాజీ ఎమ్మెల్యే**

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 3:(తెలంగాణ పత్రిక):-

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియలో పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించేందుకు మిర్యాలగూడ రెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు నమోదు చేసుకోవాలని, అలాగే ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, అర్హత కలిగిన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా నాయకులు కృషి చేయాలని భాస్కర్ రావు సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డి, ఎండి.యూసుఫ్,




చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, జొన్నలగడ్డ రంగా రెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, కుర్ర సేవ్యా నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నంద్యాల శ్రీరాం రెడ్డి, కొత్త మరేడ్డి, ఒగ్గు జానయ్య, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, ధీరావత్ పాచు నాయక్, రఫీ భాయ్, దశ్రు నుఅక్, కట్టా మల్లేష్ గౌడ్, లావూరి శ్రీను నాయక్, కుర్ర భీమా, ధనావత్ ప్రకాష్ నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, రామావత్ వినోద్ నాయక్, చలికంటి యాదగిరి, ఆయా మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పాంచజన్య ఆశయాలతోనే తెలంగాణ పునర్నిర్మాణం - క్రాంతికుమార్

**-తెలంగాణ రక్షణ సేనతోనే సామాజిక న్యాయం సాధ్యం :**
**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

కొత్తగూడెం, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక - కురిమెళ్ళ శంకర్):




తెలంగాణ పునర్నిర్మాణం పాంచజన్య ఆశయాలతోనే సాధ్యమని, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సముద్రాల క్రాంతికుమార్ అన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి జిల్లాకు విచ్చేసిన ఆయనకు విద్యానగర్ నుంచి పార్టీ శ్రేణులు భారీ ర్యాలీతో స్వాగతం పలికాయి. పోస్టాఫీస్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బస్టాండ్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రకటించిన 'పాంచజన్యం' - ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం అమలుకు టీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు అనివార్యమన్నారు. భద్రాద్రి జిల్లాలో ప్రతి గ్రామం, మండలంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, యువతకు ఉపాధి, రైతు సమస్యలు, కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.వీరన్న, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చైతన్య, ఆదివాసి రాష్ట్ర నాయకుడు కోరం వెంకటేశ్వర్లు ( గణేష్ )వాంకుడోత్ రవి, లకావత్ సురేష్, రామకృష్ణ, సోడెం వెంకట్, ముసలం రామకృష్ణ, ఖలీల్, పృథ్వీరాజ్, పవన్ నాయక్, ఆది, రాంబాబు, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి

**-ప్లాస్టిక్ అమ్ముతున్న దూ ఖనాలకు జారిమాన**
**-మున్సిపల్ కమిషనర్**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 అక్టోబర్



ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలి అని ప్లాస్టిక్ అమ్ముతున్న దూ ఖనాలను తానిక్చేయలనే మునిసి పల్ కమీషనర్ అదెశాల మేరకు మున్సిపల్ సిబ్బంధి మెదక్ పట్టణం లోని పలు వ్యాపార సంస్థలలో తనిఖీ లు చేప ట్టారు. ఘన వ్యర్థ పదార్థాల నియమావళి 2026 అనుసరించి, తనిఖీలలో భాగంగా శనివారం రోజున పట్టణంలోని పిల్లిడి, క్రిస్టల్ గార్డెన్ పక్కన కిరాణా షాప్ లో మరియు న్యూ బస్టాండ్ దగ్గర పలు పండ్ల ఇతర దుకాణములలో ప్లాస్టిక్ కవర్లు అమ్ముచున్న వ్యాపార సంస్థలలో తనికీ లలో నిషేదిత ప్లాస్టిక్ కవర్లు దొరికిన వారికి జరిమానా మొత్తం రూ. 17500/- వేయడం జరిగింద ని మరియు ప్లాస్టిక్ కవర్లు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.వారు మాట్లాడుతు ఈ విషయంలో పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వాడటానికి బదులుగా ప్రత్యామ్నా యంగా జూట్ బ్యాగులు, బట్ట సంచులు, స్టీల్ డబ్బాలు మొదలగు ప్లాస్టికేతర వస్తువులు వాడాలని సూచించారు..

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ లోని 11వ డివిజన్ కట్టరాంపూర్ రామచంద్రపురం కాలనీలో ఈరోజు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేయడం జరిగింది కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు వారు మాట్లాడుతూ కాలనీలో రహదారి సౌకర్యం మెరుగుపడంతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయన్నారు సిసి రోడ్డు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని వారు సూచించారు.

## వాగులో డంపింగ్ చేసే చెత్తను వెంటనే తరలించాలి

**-స్మశాన వాటికను వెంటనే ఏర్పాటు చేయాలి**
**-1వ వార్డ్ కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్**



తెలంగాణ పత్రిక అక్టోబర్ 3 ఆలేరు:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులోని వాగులో వేసే చెత్తను వెంటనే తరలించి, అలాగే వైకుంఠ ధామం (స్మశాన వాటిక) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఒకటవ వార్డ్ కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ మాట్లాడుతూ ఒకటవ వార్డు పరిధిలో చెత్త డంపింగ్ చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిత్యం ఇళ్ల నుండి సేకరించే చెత్తను వేయడానికి సరైన స్థలం లేక పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వార్డులో స్మశాన వాటిక (వైకుంఠ ధామం) లేకపోవడం వల్ల ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రెండు సమస్యలు ప్రజల ప్రాథమిక అవసరాలకు సంబంధించినవని, కాబట్టి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి తగిన స్థలాన్ని కేటాయించి డంపింగ్ యార్డ్, స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాట శివ, పాశికంటి సంపత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ నోటీసులు ప్రతి నోటీసుదారునికి చేరాలి

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




జగిత్యాల (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 3

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులు ప్రతి నోటీసుదారునికి తప్పనిసరిగా అందేలా బీఎల్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. నోటీసుల పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్ణీత సమయంలో ప్రతి నోటీసుదారునికి నోటీసులు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నోటీసులు అందించిన వివరాలను పక్కాగా నమోదు చేయడంతో పాటు, పంపిణీ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. నోటీసుల జారీ, పంపిణీ, స్వీకరణ వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మెట్‌పల్లి ఆర్డీవో నరసింహారావు, కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు, బీఎల్‌వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆంతోల్ల సురేష్

పాపన్నపేట, అక్టోబర్ 03:(తెలంగాణ పత్రిక)



రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ కొలువుదీరింది. శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశానికి 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా గిరి యాదయ్యను రెండోసారి ఎన్నుకోగా, ఆయన ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఆంతోల్ల సురేష్ కు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన అధ్యక్షుడు గిరి యాదయ్యకు, రాజీవ్ ఆరోగ్యశ్రీ యూనియన్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బిజెపి జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా మంద నరసింహ ముదిరాజ్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం వలిగొండ, అక్టోబర్ 3:



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంఘం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు మంద నరసింహ ముదిరాజ్‌ను జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా నియమించారు. బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు పి. రామచందర్ ముది రాజ్ ఆధ్వర్యంలో నరసింహ ముదిరాజ్‌కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బీజేపీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి మంద నరసింహ ముదిరాజ్ విశేషంగా కృషి చేస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్న నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలకంగా పనిచేస్తున్నారు. తనపై నమ్మకంతో జిల్లా ఓబీసీ కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నరసింహ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా నాయకులు, వలిగొండ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేస్తూ ఓబీసీ వర్గాల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని నరసింహ ముదిరాజ్ అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. నరసింహ ముదిరాజ్‌కు జిల్లా ఓబీసీ కమిటీలో బాధ్యతలు దక్కడం పట్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# గురు బ్రహ్మలు బి.ఎడ్ అధ్యాపకులు

**-గురు వందనం -- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తల పురస్కారాలు**

కామారెడ్డి ,అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు,యస్.వి.టీచర్ ప్లస్ ఈ లెర్నింగ్ అకాడమి ఫౌండర్ డాక్టర్ వేద ప్రకాష్,ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆఫ్ కాలేజెస్ ఆఫ్ ఎడ్యుకేషన్ పేస్ ఇండియా,తెలంగాణ ఆధ్వర్యంలో,తెలంగాణ బి.ఎడ్ లెక్చరర్స్ అసోసియేషన్,తెలంగాణ ప్రైవేట్ బి.ఎడ్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మరియు నిర్వాహక కమిటీ సహకారంతో “గురు వందనం -- రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తల పురస్కారాలు--2026” కార్యక్రమాన్ని హైదరాబాద్ లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 31 మంది అధ్యాపకులను సన్మానించడం జరిగింది. బి.ఎడ్ ఉపాధ్యాయ విద్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ,విద్యా ప్రమాణాల అభివృద్ధికి, భవిష్యత్ ఉపాధ్యాయుల రూపకల్పనకు మరియు ఉపాధ్యాయ విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్తలను గుర్తించి, సత్కరించి,వారి సేవలను గౌరవించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు డాక్టర్ పిల్ల మారి వేదప్రకాష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ వి.సుధాకర్,చైర్ ప్రొఫెసర్, చాణక్య యూనివర్సిటీ, బెంగళూరు;హానరరీ ప్రొఫెసర్,న్యూఢిల్లీ , భారత ప్రభుత్వం,న్యూఢిల్లీ అతిథిగా,డా. పి. శంకర్, అసోసియేట్ ప్రొఫెసర్, ఎం ఐ ఈ పి ఏ,న్యూఢిల్లీ; డిప్యూటీ డైరెక్టర్, యు జి సి సభ్యులు,ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్,డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ ఆడిట్,తెలంగాణ యూనివర్సిటీ,మరియు డాక్టర్ లలిత,డాక్టర్ సునీత ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఉస్మానియా యూనివర్సిటీ,ప్రముఖ విద్యావేత్తలు కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్య రంగంలో అంకితభావం,విద్యా నాయకత్వం,నూతన ఆవిష్కరణలు, వృత్తిపరమైన నైపుణ్యం మరియు విశిష్ట సేవలను గుర్తించి గురు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని,ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డాక్టర్ వేద ప్రకాష్ ను అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని బి.ఎడ్ కళాశాలల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ విద్యావేత్తలు,బి.ఎడ్ లెక్చరర్లు,విద్యావేత్తలు, విద్యా పరిపాలకులు మరియు ఉపాధ్యాయ విద్యా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు సన్మానం





**-జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పూర్ణిమ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎక్కల దేవి జమున ఆధ్వర్యంలో**

**-పిల్లల పోషణ, ఆరోగ్యంపై అవగాహన**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి పూర్ణిమ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఎక్కాల దేవి జమున చంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, పిల్లల పోషణ, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారుల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు అంగన్వాడి టీచర్లు సృజన లహరి మాట్లాడుతూ మా సేవలను గుర్తించి మాకు ఈసన్మానం చేసినందుకు మండల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే సేవలో మా టీచర్లు చాలా కష్టపడుతున్నారని వారిని ప్రోత్సహించినట్లయితే మరింత ఉత్సాహంగా పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తోపాటు బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్, జిల్లా ధార్మిక క్షేత్ర అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, కొక్క దేవేందర్, ఉపాధ్యక్షుడు ఏలంధర్, బీజేపీ నాయకులు రాజు, దేవరాజు, రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్‌ఎంసి కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్ 03.





ఒకరోజు ఒక వార్డ్ కార్యక్రమంలో భాగంగా నల్లగండ్ల 256 వార్డులోని గుల్మోహర్ కాలనీలో సమీక్షా సమావేశంలో నేతాజీ నగర్ కాలనీ లోని సమస్యలపై జిహెచ్‌ఎంసి కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సమీక్షా సమావేశంలో క్షేత్ర స్థాయిలో పనుల పురోగతి గురించి జరుగుతున్న పనులను సమీక్షించడానికి మరియు స్థానిక సమస్యలను పరిష్కరించడానికి జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ ,ఇంజనీరింగ్, ఎస్డబ్ల్యూఎం, టౌన్ ప్లానింగ్, యూబీడీ, ఎంటమాలజీ మరియు ఇతర శాఖలకు చెందిన సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు స్థానిక ఆర్‌డబ్ల్యూఏల ప్రతినిధులతో కలిసి సమావేశం నిర్వహించబడింది అలాగే కాలనీ పార్క్ లో నీటి సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన పిట్ ను పరిశీలించడం జరిగినది.అదే విధంగా నేతాజీ నగర్ కాలనీ లో నెలకొన్న సమస్యలను ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు సిసి రోడ్లు వీధిలైట్లు శానిటేషన్ వర్క్ మరియు కాలనీలో నెలకొన్న మౌలిక వసతులపై వినతి పత్రం అందించిన కాలనీ అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ కమీషనర్, డిప్యూటీ కమిషనర్ జిహెచ్‌ఎంసి సిబ్బంది కి కాలనీలో నెలకొన్న సమస్యలు వివరించడం జరిగింది . వారు సానుకూలంగా స్పందిస్తూ తొందర్లో ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం చాలా సంతోషదాయకం అని భేరి రామచందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఒకరోజు ఒక వార్డు లాంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రతి కాలనీకి అధికారులు వచ్చి కాలనీలో ఉన్న సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలను పరిష్కరించుతున్నారంటే అధికారులకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మరియు కే నరసింహ యాదవ్, అన్నదొర,దశరథ్ నాయక్, గణేష్ నాయక్, జోషి రాఘవేంద్ర శర్మ, మణికంఠ, ప్రసాద్, మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు.

## అనారోగ్యంతో మృతి చెందిన పున్నమ్మ పార్థివ దేహానికి నివాళి మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 3:(తెలంగాణ పత్రిక):-



దామరచర్ల మండలంలోని మాన్ తండ గ్రామం ధనియాలబండ తండ ఆవాసానికి చెందిన లావూరి పున్నమ్మ (72) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. లావూరి పున్నమ్మ మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వారి స్వగ్రామానికి చేరుకుని పార్థివదేహాన్ని సందర్శించారు. పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పున్నమ్మ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, సోము సైది రెడ్డి, అడోతు లింగా నాయక్, అక్కురాం నాయక్, మాలోతు హర్యా నాయక్, శోభన్ నాయక్, మాలోతు శ్రీను నాయక్, దశ్రు నాయక్, బాల నాయక్, అనిల్ నాయక్, సక్రం నాయక్, మాలోతు సక్రు నాయక్, లావూరి జయరాం, వెంకట్రాం నాయక్, శంకర్ నాయక్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.